# ప్రజా తపన

prajathapana.com

News that matters




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01  సంచిక: 200  శనివారం 16 సెప్టెంబర్ 2023  మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో  పేజీలు :08  ధర :05/-


## విద్యార్థులు గొప్ప డాక్టర్లు కావాలి

**5 మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవంలో సీఎం జగన్**




**విజయనగరం, సెప్టెంబర్ 15**

ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి విజయనగరం జిల్లాలో మెడికల్ కాలేజీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈరోజు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను కట్టే కార్యక్రమం మొదలు పెట్టామని చెప్పుకొచ్చారు. అందులో 5 మెడికల్ కాలేజీల్లో పిల్లలు అడ్మిషన్లు తీసుకొని డాక్టర్లుగా అడుగులు వేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. నిజంగా ఈ మెడికల్ కాలేజీల నుంచి నాణ్యమైన విద్య పొంది.. రాబోయే రోజుల్లో గొప్ప డాక్టర్లుగా, గొప్ప మనుషులుగా, గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారని మనసారా ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. ఈరోజు 5 మెడికల్ కాలేజీలు విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో ప్రారంభించామని చెప్పుకొచ్చారు. 5 చోట్ల ఫస్టియర్ అడ్మిషన్లకు కూడా ఈరోజు పిల్లలను తీసుకొనే పరిస్థితిలోకి అడుగులు వేగంగా ముందుకు వేయగలుగుతున్నామన్నారు. వచ్చే ఏడాది మరో 5 కాలేజీలను

02

## సూర్యుడి అధ్యయనం ఆదిత్య-ఎల్ మిషన్ సక్సెస్

**శుక్రవారం తెల్లవారుజామున ఆదిత్య ఎల్1.. మరో కక్ష్యలోకి ప్రవేశం**



**బెంగుళూరు సెప్టెంబర్ 15**

సూర్యుడి అధ్యయనం కోసం చేపట్టిన ఆదిత్య-ఎల్1 మిషన్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతోంది. ఆ ఉపగ్రహం ఎల్1 పాయింట్ వైపు వెళ్తోంది. అయితే ఇవాళ తెల్లవారుజామున ఆదిత్య ఎల్1.. మరో కక్ష్యలోకి ప్రవేశించింది. నాలుగో సారి కక్ష్య పెంపు సజావుగా సాగినట్లు ఇస్రో తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నది. ఈ ఆపరేషన్ చేపట్టిన సమయంలో.. మారిషస్, బెంగుళూరు, షార్, పోర్టు బ్లెయిర్‌లో ఉన్న ఇస్రో స్టేషన్లు ఆ శాటిలైట్‌ను ట్రాక్ చేసినట్లు వెల్లడించాయి. ఫిజి దీవుల నుంచి ఆదిత్య ఎల్1కు చెందిన పోస్టు బర్న్ ఆపరేషన్స్ పర్యవేక్షిస్తున్నారు. కొత్త కక్ష్య 256 కి.మీ లీ 121973 కి.మీ దూరంలో ఉన్నట్లు ఇస్రో పేర్కొన్నది. మళ్లీ ఈ నెల 19వ తేదీన కక్ష్య పెంపు ఉంటుందని ఇస్రో తెలిపింది. ట్రాన్స్ లాగ్రాజియన్ పాయింట్ 1 లోకి వెళ్తుందని, భూ కక్ష్య నుంచి ఆదిత్య దూరం అవుతుందని ఇస్రో పేర్కొన్నది. 19వ తేదీన ఉదయం 2 గంటలకు ఈ ఆపరేషన్ చేపట్టనున్నారు.

## ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభం



**చరిత్ర క్రియేట్ చేశామన్న కేసీఆర్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 15**

తెలంగాణ రాష్ట్రంలో ఏకకాలంలో 9 మెడికల్ కాలేజీలు ప్రారంభించుకోవడం రాష్ట్ర చరిత్రలో ఉజ్వలమైన దినం ఇది అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో ఒకేసారి తొమ్మిది వైద్య కళాశాలలు ప్రారంభించుకోవడం సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రగతి భవన్ నుంచి వర్చువల్ విధానంలో ఒకేసారి 9 మెడికల్ కాలేజీలను సీఎం కేసీఆర్ ప్రారంభించారు. కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాల్లో ఈ కాలేజీలు ఏర్పాటు కాబోతున్నాయి. ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొంటామని, కానీ ఈ కార్యక్రమం ఎంతో ఆత్మసంతృప్తి కలిగిస్తుందని తెలిపారు. పరిపాలన చేతకాదు అని ఎగతాళి చేసిన పరిస్థితుల నుంచి ఇప్పుడు తెలంగాణలోని ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకుంటున్నామని కేసీఆర్ అన్నారు. గతంలో రాష్ట్రంలో 5 మెడికల్ కాలేజీలు ఉంటే.. ఇవాళ ఆ సంఖ్య 26కు చేరుకుందని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరానికి 8 కాలేజీలు కొత్తగా ప్రారంభం కాబోతున్నట్లు తెలిపారు. ఈ కొత్త వైద్య కళాశాలలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం కూడా లభించినట్లు సీఎం కేసీఆర్ తెలిపారు. 2014లో రాష్ట్రంలో 2,850 మెడికల్ సీట్లు ఉంటే 2023 నాటికి 8,515 మెడికల్ సీట్లు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాఖ మంత్రి, క ా ం ్ య ద ్ రి ్ ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు కేసీఆర్

02

## అదానీ-హిండెన్‌బర్గ్ కేసు..

**అక్టోబర్ 13న సుప్రీంకోర్టులో విచారణ**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15**

హిండెన్‌బర్గ్ కేసు తదుపరి విచారణ అక్టోబర్ 13న సుప్రీంకోర్టులో జరగనుంది. మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ దాఖలు చేసిన తాజా స్టేటస్ రిపోర్టుపై వచ్చే నెలలో సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. ఈ విచారణలో అనేక కొత్త ప్రశ్నలు కూడా తలెత్తుతాయి. అదానీ-హిండెన్‌బర్గ్ వివాదంపై ఈ వారం ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఇందులో అదానీ కంపెనీల స్టాక్ మానిప్యులేషన్‌పై ఆరోపించిన రెవెన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ లేఖను సుప్రీం కోర్టు నుంచి ముఖ్యమైన వాస్తవాలను అణచివేసిందని సెబీ ఆరోపించింది. అదానీ గ్రూప్‌పై రెండు ఆరోపణలు మినహా మిగిలిన అన్ని ఆరోపణలపై

02



## అవయవ మార్పిడి విధానంలో ముందడుగు..

**మనిషి శరీరంలో 2 నెలలు సక్రమంగా పనిచేసిన పంది కిడ్నీ**

**న్యూ ఢిల్లీ సెప్టెంబర్ 15**

మనిషి శరీరంలో ఏదైనా అవయవం పనిచేయకపోతే.. వేరే వ్యక్తుల అవయవాన్ని అమరుస్తుంటారు. కుటుంబ సభ్యులు, లేదా ఇతర వ్యక్తులు తమ అవయవాలను దానం చేస్తే వాటిని అవసరమైన రోగులకు అమరుస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో ఇది సాధ్యం కాకపోవచ్చు. ఎందుకంటే అన్ని సందర్భాల్లోనూ అవయవాలు దొరకవు.



02




## బెయిల్ పిటీషన్ వాయిదా

**అమరావతి :**
మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు వేసుకున్న బెయిల్ పిటిషన్ వాయిదా పడింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టై రాజమండ్రి జైల్లో ఉన్న చంద్రబాబు రెండు పిటిషన్లు వేశారు. బెయిల్, మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోర్టులో అభ్యర్థన పెట్టుకున్నారు. ఈ రెండు పిటిషన్లను విచారణకు స్వీకరించిన ఏసీబీ కోర్టు.. వాదనలను 19వ తేదీకి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని సీఐడీని ఆదేశించింది. ఈ పిటిషన్ విచారణకు స్వీకరించిన టైంలో చంద్రబాబు హైకోర్టులో క్వాష్ పిటిషన్ అంశాన్ని న్యాయమూర్తి ప్రస్తావించారు. ఇప్పుడు మధ్యంతర బెయిల్ వస్తే క్వాష్ పిటిషన్‌పై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనపై ఎలాంటి ఆరోపణలు లేకపోయినా కేసు నమోదు చేసి జైల్లో పెట్టారని బెయిల్ ఇవ్వాలని చంద్రబాబు పిటిషన్ వేశారు. కనీసం ఎఫ్ఐఆర్‌లో కూడా తన పేరు లేదని కోర్టుకు తెలియజేశారు. ఏపీఎస్‌డీసీ ఛైర్మన్ ఇచ్చిన ఫిర్యాదులో కూడా తన పేరు లేదని గుర్తు చేశారు. రాజకీయంగా ప్రతికారం తీర్చుకోవడానికే ఈ కేసులో ఇరికించారని దీన్ని పరిగణలోకి తీసుకొని బెయిల్ ఇవ్వాలని రిక్వస్ట్ పెట్టుకున్నారు

# విద్యార్థులు గొప్ప డాక్టర్లు కావాలి

(మొదటిపేజీ తరువాయి)

మళ్లీ అడ్మిషన్ స్థాయిలోకి తీసుకొచ్చే కార్యక్రమం చేస్తామన్నారు. దాని తర్వాత మళ్లీ మరుసటి ఏడాది మరో 7 కాలేజీలు అడ్మిషన్ స్థాయిలోకి తీసుకొస్తామని సీఎం జగన్ స్పష్టం చేశారు.

ఈ సంవత్సరం 5, వచ్చే ఏడాది 5, ఆ తర్వాత సంవత్సరం 7 మొత్తంగా 17 మెడికల్ కాలేజీలను తీసుకుని రాగలుగుతున్నాం అన్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేయడమే కాకుండా ప్రతి పార్లమెంటు స్థాయిలో ఒక మెడికల్ కాలేజీ పెట్టే కార్యక్రమం ఇనీషియేట్ చేస్తున్నామన్నారు. ఎప్పుడైతే మెడికల్ కాలేజీ అవైలబుల్‌గా ఉంటుందో అప్పుడు ఆ మెడికల్ కాలేజీతో పాటు ప్రొఫెసర్లుగానీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్లుగానీ వీళ్లందరూ అవైలబుల్‌గా ఉండటం కూడా ఒక గొప్ప మార్పు టెరిషరీ కేర్‌లో జరుగుతుందన్నారు. టెరిషరీ కేర్ పెరగడం వల్ల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే వేలాది మంది పిల్లలను మంచి డాక్టర్లుగా తయారు చేసే గొప్ప ఇన్‌స్టిట్యూషన్స్‌ను కూడా రాష్ట్రంలో క్రియేట్ చేయగలగడం నిజంగా అద్భుతమన్నారు.స్వా తంత్ర్యం వచ్చిన తర్వాత నుంచి మన రాష్ట్రంలో గవర్నమెంట్ మెడికల్ కాలేజీలు 11 మాత్రమే ఉన్నాయని.. కేవలం ఈ నాలుగు సంవత్సరాల కాలంలో దేవుడి దయతో 13 జిల్లాలను 26 జిల్లాలుగా అధికారం డీసెంట్రలైజ్ చేయగలిగామన్నారు.

అవే కాకుండా మరో 17 మెడికల్ కాలేజీలను యాడ్ చేసి 28 మెడికల్ కాలేజీల దిశగా అడుగులు వేగంగా వేస్తున్నామన్నారు. 17 మెడికల్ కాలేజీలను కట్టడానికి దాదాపు రూ.8,480 కోట్లు ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్ వివరించారు. ఈ కాలేజీల వల్ల కొత్తగా మరో 2,250 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి అదనంగా రాబోతున్నాయన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉన్న మొత్తం ఎంబీబీఎస్ సీట్లు 2,185 అని చెప్పారు. ఈ 17 మెడికల్ కాలేజీలు రావడంతో ఈ ఎంబీబీఎస్ సీట్లు ఏకంగా 4,735కు పెరుగుతాయన్నారు. ఇవే కాకుండా ఎగ్జిస్టింగ్ మెడికల్ కాలేజీలన్నింటిలోనూ సదుపాయాలన్నీ అప్‌గ్రేడ్ చేయగలిగామన్నారు. ఆల్ ది పెండింగ్ వేకెన్సీస్, విత్ ఎ జీరో వ్యాకెన్సీ పాలసీ తీసుకుని రావడం వల్ల దాదాపు ఈ ఒక్క సంవత్సరంలోనే 609 కొత్త పీజీ సీట్లు అందుబాటులోకి రాగలిగాయన్నారు. భవిష్యత్‌లో మరో 2,737 పీజీ సీట్లు కూడా వీటి ద్వారా అందుబాటులోకి వస్తాయన్నారు. ఇవన్నీ ఇంతగా చెప్పడానికి కారణం.. విద్యార్థులు మంచి డాక్టర్లు అయి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడమేనన్నారు. ఈరోజు ప్రారంభం అవుతున్న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల ఈ 5 మెడికల్ కాలేజీల్లో దాదాపు 750 ఎంబీబీఎస్ సీట్లతో పిల్లలు డాక్టర్లు కాబోతున్నారన్నారు. వచ్చే ఏడాది పాడేరు, పులివెందుల, మార్కాపురం, మదనపల్లె, ఆదోని, ఇలాంటి బ్యాక్‌వర్డ్ ఏరియాల్లో కూడా మెడికల్ కాలేజీలు వస్తున్నాయ న్నారు. 2024?25లో మరో 750 మెడికల్ కాలేజీలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత 2025?26లో గిరిజన ప్రాంతాలు, డిస్టెంట్‌గా ఉన్న ఏరియాల్లో టెరిషరీ కేర్ దొరకడం కష్టం అన్న ప్రాంతాల్లో పార్వతీపురం, నర్సీపట్నం లాంటి చోట్ల కూడా 2025?26లో మెడికల్ కాలేజీలు రాబోతున్నాయన్నారు. 1050 సీట్లు అందుబాటులోకి రావడం జరుగుతుందన్నారు.



ఈ ఎంబీబీఎస్, పీజీ మెడికల్ కాలేజీల్లో సీట్లు మాత్రమే కాకుండా గవర్నమెంట్ నర్సింగ్ కాలేజీలను డెవలప్ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు దాదాపు 1090 నర్సింగ్ సీట్లు ఉంటే మరో 18 నర్సింగ్ కాలేజీలను తీసుకొస్తున్నామన్నారు. వీటి ద్వారా మరో 1200 నర్సింగ్ సీట్లు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పుకొచ్చారు. మొత్తంగా 2019 నర్సింగ్ సీట్లు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఒక పక్క క్యూరేటివ్ క్యూర్ ఎంత అవసరమో, ప్రివెంటివ్ కేర్ కూడా అంతే అవసరం అన్నారు. దేశానికే మార్గదర్శకంగా నిలబడే విధంగా అడుగులు పడటం జరిగిందన్నారు. ప్రివెంటివ్ కేర్‌లో ఎప్పుడూ చూడని అడుగులు పడ్డాయని సీఎం జగన్ వివరించారు. 10,032 విలేజ్ క్లినిక్స్ ఏర్పాటు అయ్యాయన్నారు. ఆ విలేజ్ క్లినిక్స్‌లో సీహెచ్‌వో, ఏఎన్ఎం, ఆశా వర్కర్‌లు ఉంటారని పేర్కొన్నారు.గ్రామ స్థాయిలో 105 రకాల మందులు అక్కడ ఇవ్వడం జరుగుతుందన్నారు. 14 రకాల డయోగ్నస్టిక్ టెస్టులు చేస్తారని వివరించారు. దీని వల్ల 6 నెలల్లో ఎవరికి ఏ రోగముంది, ఎవరికి బీపీ, షుగర్, ఏ రకమైన ప్రాబ్లమ్స్ ఉన్నాయని పూర్తిగా చెప్పే ఒక ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తెచ్చామని పేర్కొన్నారు. గవర్నమెంట్ ఆస్పత్రుల్లో మందులు తీసుకుంటే నయం కాదని చాలా మంది అనుకుంటారని.. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి మారిందన్నారు. ఈరోజు అన్ని గవర్నమెంట్ ఆస్పత్రుల్లో డబ్ల్యూహెచ్‌వో జీఎంపీ మందులు మాత్రమే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్నాయన్నారు. ఆరోగ్యశ్రీ సేవలు మనం రాకముందు నామ మాత్రంగా ఉండేవని.. 1050 ప్రొసీజర్లు ఉంటే, ఈరోజు 30255 ప్రసీజర్లకు విస్తరించాయన్నారు. క్యాన్సర్ దగ్గర నుంచి కాక్లియర్ ఇంప్లాంట్ దాకా కవర్ అవుతున్నాయన్నారు. వైద్యం ఖర్చు రూ.1000 దాటితే అది ఆరోగ్యశ్రీ పరిధిలోకి రావాలని తపన, తాపత్రయంతో ఆరోగ్యశ్రీ పరిధిని విస్తరిస్తున్నామన్నారు.

గతంలో ఆరోగ్యశ్రీ ఎంపానెల్ 900 హాస్పిటల్స్ ఉంటే, ఈరోజు 2285కు విస్తరించాయన్నారు. ఇప్పటి వరకు బటన్ నొక్కితే నేరుగా డీబీటీ పద్ధతిలో 2.35 లక్షల కోట్లు పేద ప్రజల ఖాతాల్లోకి నేరుగా లంచాలు, వివక్షకు చోటు లేకుండా చేయగలిగామన్నారు. ఇంటి తలుపు తట్టి మరీ పెన్షన్‌ను అందిస్తున్నామన్నారు. ఇంటి తలుపు తట్టి రేషన్ కార్డు, రేషన్ బియ్యం, ప్రతి గడప ముంగిటకు చేర్చగలిగామని చెప్పుకొచ్చారు. ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి ఇంటి స్థలం లేని వారు ఉన్నారా అని వెతికి, అప్లికేషన్ పెట్టించి 30 లక్షల ఇంటి స్థలాలను పేదవాళ్లకు ఇవ్వగలిగామని పేర్కొన్నారు. 22 లక్షల ఇళ్లు వేగంగా ఇళ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఎవరికి ఏ సర్టిఫికెట్ కావాలన్నా ఇంటింటికీ వెళ్లి జల్లెడ పట్టి అవసరాలు తీరుస్తున్నామని వివరించారు. జగనన్న సురక్షలో 98 లక్షల సర్టిఫికెట్లు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంతో పాటు ఇంకో మంచి కార్యక్రమం కూడా చేస్తున్నామని అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష అనే పథకాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి జల్లెడ పట్టి ఆ ఇంట్లో ఎవరికి ఏరకమైన సమస్య ఉన్నా 7 రకాల టెస్టులు, 5 దశల్లో యాక్టివిటీ మొదలు పెట్టామన్నారు. 4వ ఫేజ్ హెల్త్ క్యాంపు, సెప్టెంబర్ 30వ తేదీన మొదటి హెల్త్ క్యాంపు, తర్వాతి 45 రోజులు రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ హెల్త్ క్యాంపులు విస్తరించి పూర్తవుతాయన్నారు. గ్రామం మొత్తం మ్యాపింగ్ అవుతుందని... ప్రతి ఇంట్లో ఏ సమస్య ఉన్నా వాళ్లకు ఫ్రీగా టెస్టులు చేస్తామని పేర్కొన్నారు. మందులు కూడా ఉచితంగానే ఇవ్వబోతున్నామన్నారు. తర్వాత హ్యాండ్ హోల్డింగ్ చేయబోతున్నామమని చెప్పుకొచ్చారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ద్వారా అడుగులు వేయబోతున్నామన్నారు. మీ అందరి సహాయ సహకారాలు రావాలి, కావాలి అని మనస్ఫూర్తిగా అడుగుతున్నానంటూ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. కొన్ని మాటలు ఎప్పుడూ కూడా నా మనసుకు తడుతుంటాయని, "నాట్ ఆల్ ఏంజిల్స్ హావ్ వింగ్స్. సమ్ హ్యావ్ స్టెతస్కోప్స్. కీప్ దిస్ ఇన్‌మైండ్" అంటూ చెప్పుకొచ్చారు.

# అదానీ-హిండెన్‌బర్గ్ కేసు..

(మొదటిపేజీ తరువాయి)

దర్యాప్తును పూర్తి చేశామని, గ్రూప్‌లో పెట్టుబడులు పెట్టే విదేశీ సంస్థల నిజమైన యజమానులు ఇంకా ఐదు పన్ను స్వర్గధామాల్లో పెండింగ్‌లో ఉన్నారని ఆగస్టు 25న సెబీ సుప్రీంకోర్టుకు తెలియజేసింది.అదానీ గ్రూప్‌పై ఓవర్ ఇన్‌వాయిస్ కేసులో విచారణ జరుగుతున్నప్పుడు నలుగురు పిటిషనర్లలో ఒకరైన అనామికా జైస్వాల్ అన్నారు. ఆ తర్వాత డీఆర్ఐ 2014లో అప్పటి సెబీ చైర్మన్‌కు లేఖ పంపింది. దీంతో డీఆర్ఐ సెబీని అప్రమత్తం చేసింది. ఆ సమయంలో, ఎలక్ట్రికల్ కాంపోనెంట్‌లను దిగుమతి చేసుకోవడంలో గ్రూప్ అధిక వాల్యుయేషన్ పద్ధతులను ఉపయోగించవచ్చని డిఆర్ఐ సెబికి రాసిన లేఖలో తెలిపింది. విత్‌డ్రా చేసిన సొమ్మును స్టాక్ మార్కెట్‌లో తారుమారు చేసేందుకు ఉపయోగించవచ్చని ఆరోపించారు. సెబీ కోర్టు ముందు ముఖ్యమైన వాస్తవాలను అటకెక్కించిందని పిటిషనర్ ఆరోపించారు. మిస్టర్ సిరిల్ ష్రాఫ్, మేనేజింగ్ పార్ట్‌నర్, సిరిల్ అమర్‌చంద్ మంగళదాస్ కార్పొరేట్ గవర్నెన్స్‌పై సెబీ కమిటీలో సభ్యుడిగా ఉన్నారని, ఇది ఇన్‌సైడర్ ట్రేడింగ్ వంటి నేరాలను పరిశీలిస్తుందని అఫిడవిట్ పేర్కొంది. గౌతమ్ అదానీ కుమారుడితో తన కుమార్తె వివాహం జరిగిందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. సెబీ 24 దర్యాప్తు నివేదికలలో ఐదు అదానీ గ్రూప్ కంపెనీలపై ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఆరోపణలపై పిటిషనర్ తెలిపారుఅదనంగా, పిటిషనర్ జర్నలిస్టుల సంఘం 'ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరప్షన్ రిపోర్టింగ్ ప్రాజెక్ట్' కనుగొన్న పత్రాలను ఉదహరించారు. మారిషస్‌కు చెందిన రెండు కంపెనీలు ? ఎమర్జింగ్ ఇండియా ఫోకస్ ఫండ్ (ఇఐఈఈ), 2013, 2018 మధ్యకాలంలో నాలుగు అదానీ కంపెనీల షేర్లలో భారీ మొత్తంలో పెట్టుబడులు పెట్టి వ్యాపారం చేశాయని అఫిడవిట్ పేర్కొంది. సెబీ 13 అనుమానాస్పద విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు/విదేశీ సంస్థల జాబితాలో ఈ రెండు కంపెనీల పేర్లు ఉన్నాయని పిటిషనర్ అఫిడవిట్‌లో పేర్కొన్నారు. సెబీ వారి అంతిమ ప్రయోజనకరమైన యజమానులను లేదా ఆర్థిక ఆసక్తితో వాటాదారులను కనుగొనలేక పోయింది. సెబీ నిబంధనలలో పదే పదే చేసిన మార్పుల వల్ల అదానీ గ్రూప్ లాభపడిందని పిటిషనర్ పేర్కొన్నారు

# అవయవ మార్పిడి విధానంలో ముందడుగు..

(మొదటిపేజీ తరువాయి)

అదృష్టవశాత్తూ దొరికినా రోగి శరీరానికి సరిపోవు. ఈ క్రమంలోనే చాలా మంది జీవితం అర్ధంతరంగా ఆగిపోతుంటుంది. దీంతో అవయవాల కొరతకు పరిష్కారం కనుగొనేందుకు శాస్త్రవేత్తలు, వైద్యులు కొన్ని ఏళ్లుగా పరిశోధనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవలే జన్యుమార్పిడి చేసిన పంది కిడ్నీ ని మానవ శరీరానికి అమర్చారు. అది ఇప్పుడు సత్ఫలితాన్నిచ్చింది.అమెరికా లో బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తికి పంది కిడ్నీ అమర్చగా అది ఎన్నడూ లేని విధంగా ఏకంగా రెండు నెలలపాటు సక్రమంగా పనిచేసింది. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తికి అమెరికా వైద్యులు జులై 14వ తేదీన జన్యుమార్పిడి చేసిన పందికిడ్నీని విజయవంతంగా అమర్చారు. నెల రోజులకుపైగా ఆ మూత్రపిండం మనిషి శరీరంలో ఎలాంటి ఇబ్బందీ లేకుండా పనిచేసింది. అయితే, ఆ తర్వాత కిడ్నీ ఉత్పత్తి చేసే మూత్ర పరిణామం తగ్గడంతో.. వైద్యులు రోగనిరోధన ఔషధాలతో దాన్ని తిరిగి సాధారణ స్థితికి తీసుకొచ్చారు. రెండు నెలల అనంతరం అంటే బుధవారం నాడు ఆ కిడ్నీని మనిషి శరీరం నుంచి తొలగించారు. మృతదేహాన్ని అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు అప్పగించారు. ట్రాన్స్‌ప్లాంట్ చేసిన పంది మూత్రపిండం మనిషి శరీరంలో గతంలో కంటే ఎక్కువ రోజులు పనిచేయటం ఇదే మొదటిసారి. ఈ ప్రయోగంతో వైద్య చరిత్రలోనే అవయవ మార్పిడి విధానంలో పెద్ద ముందడుగు పడినట్లైంది.ఈ ప్రయోగం సత్ఫలితాలు ఇవ్వడంతో బతికున్న వ్యక్తులపై కూడా ఈ తరహా ప్రయోగాలు చేసేందుకు వైద్యులు సిద్ధమవుతున్నారు. కాగా, గతేడాది మేరీల్యాండ్ యూనివర్సిటీకి చెందిన వైద్యులు.. చనిపోతున్న ఓ వ్యక్తికి పంది గుండెతో కాపాడే ప్రయత్నం చేశారు. అయితే, అతను రెండునెలలు మాత్రమే ప్రాణాలతో ఉన్నాడు. ఆ తర్వాత పంది గుండె విఫలం కావటంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు.

# టీటీడీ రిటైర్డ్ ఉద్యోగులకూ ఇంటి స్థలాలు

**మరో 200 ఎకరాలు కేటాయించడానికి సిఎం అంగీకరించారు**

**- సిఎం 18న శ్రీనివాస సేతు ప్రారంభించి, ఉద్యోగులకు ఇంటి స్థలాలు పంపిణీ చేసి గంగమ్మ ఆలయాన్ని సందర్శిస్తారు...**

**టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి**



**తిరుపతి**

టీటీడీ ఉద్యోగులతో పాటు రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఇంటి స్థలాలు ఇస్తామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ప్రకటించారు. ఈ విషయంలో ఏ ఒక్కరినీ అసంతృప్తికి గురి చేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. టీటీడీ ఉద్యోగులకు ఇంటిస్థలాల పంపిణీ కోసం ఏర్పాటు చేస్తున్న వేదిక, ప్రారంభించనున్న శ్రీనివాస సేతు, శ్రీ తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో జరుగుతున్న పనులను శుక్రవారం మధ్యాహ్నం టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఎం.ఎల్.సి సిపాయి సుబ్రమణ్యం, టీటీడీ జెయిఓ సదాభార్గవి, ఇతర అధికారులతో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా భూమన కరుణాకరరెడ్డి మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబరు 18వ తేదీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. అంతకు ముందు తిరుపతి నగరం సిగలో మరో మణిహారం కాబోతున్న శ్రీనివాససేతును ప్రారంభిస్తారని తెలిపారు. సుమారు రూ 650 కోట్లతో నిర్మించిన ఈ వంతెనపై 19వ తేదీ నుండి వాహనాల రాకపోకలు అనుమతిస్తారని అన్నారు. యాత్రీకులు, స్థానికులకు కూడా శ్రీనివాస సేతు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం టీటీడీ ఉద్యోగులకు కొందరికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇంటి స్థలాలు పంపిణీ చేస్తారని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఇంటిస్థలాలు ఇవ్వడం కోసం మరో 200 ఎకరాలు కావాలని తాను ముఖ్యమంత్రిని కోరానన్నారు. 200 ఎకరాల భూమి సమీకరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ముఖ్యమంత్రి ఆదేశించారని చైర్మన్ కరుణాకరరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాలు ముగిసిన అనంతరం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీ తాతయ్య గుంట గంగమ్మ తల్లిని దర్శించుకుంటారని తెలిపారు. సుమారు 400 సంవత్సరాల క్రితం తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు మొదట శ్రీ తాతయ్య గుంట గంగమ్మను దర్శించే వారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గత సంవత్సరం నుంచి ఈ సంప్రదాయాన్ని పునరుద్ధరించడం పట్ల తిరుపతి వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం కూడా ముఖ్యమంత్రి శ్రీ తాతయ్య గుంట గంగమ్మను దర్శించుకున్నాకే శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి వెళతారని చెప్పారు. తమది అభివృద్ధి, ఆధ్యాత్మిక, ఉద్యోగుల సంక్షేమ ప్రభుత్వమని భూమన కరుణాకరరెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చీఫ్ ఇంజినీర్ నాగేశ్వరరావు, మునిసిపల్ కార్పొరేషన్ ఎస్ఈ మోహన్, ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎంఈ చంద్రశేఖర్, ఆఫ్కాన్ సంస్థ రంగస్వామి, ఏయికామ్ భాలాజీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఒకేసారి 9 మెడికల్ కాలేజీలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. 85 శాతం మెడికల్ సీట్లు తెలంగాణ బిడ్డలకే దక్కాలని పటిష్ఠంగా పోరాటం చేసి హైకోర్టులో విజయం సాధించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని ప్రైవేటు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ద్వారా ప్రతి సంవత్సరం 10 వేల మంది వైద్యులను ఉత్పత్తి చేయబోతున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు. ఎక్కడైతే వైద్యారోగ్య వ్యవస్థ పటిష్ఠంగా ఉంటుందో.. అక్కడ తక్కువ మరణాలు, నష్టాలు సంభవిస్తాయని కేసీఆర్ అన్నారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకునే మెడికల్ కాలేజీలతో పాటు అద్భుతమైన ఆస్పత్రులను కూడా తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, ఇది తెలంగాణ రాష్ట్రం సాధించిన ఘనతగా తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఆస్పత్రులు నిర్మాణం కాబోతున్నాయని.. త్వరలోనే 50 వేల పడకలకు చేరుకోబోతున్నట్లు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్ పై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కిట్ అంటే.. నాలుగు సబ్బులు, మూడు వస్తువులు కాదని.. వేజ్ లాస్ ను భర్తీ చేయడమే కేసీఆర్ కిట్ వెనక ఉన్న ఫిలాసఫీ అని కేసీఆర్ స్పష్టం చేశారు. నిరుపేద మహిళలు గర్భం దాల్చిన తర్వాత కూడా కూలీ పనులకు వెళ్తుంటారని.. వారి ఆరోగ్యాన్ని, శిశువు ఆరోగ్యాన్ని కాపాడే ఉద్దేశంతో మానవీయ కోణంలో తీసుకు వచ్చిందే కేసీఆర్ కిట్ అని తెలిపారు. అమ్మ ఒడి వాహనాల ద్వారా గర్భిణీలను ఆస్పత్రులకు తీసుకు వచ్చి చికిత్స చేయిస్తున్నామని, డెలివరీ తర్వాత తల్లీబిడ్డలను వారి ఇంటికి తరలిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఇలాంటి సౌకర్యం మరే రాష్ట్రంలోనూ లేదని వెల్లడించారు. కేసీఆర్ కిట్ తో మంచి ఫలితం వచ్చినట్లు కేసీఆర్ తెలిపారు. 2014లో తల్లులు 92 మంది చనిపోతే.. ఇవాళ 43 కు తగ్గించినట్లు తెలిపారు. శిశు మరణాలను 21కి తగ్గించామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 శాతం ప్రసవాలు జరిగేతే.. ఇప్పుడు 76 శాతానికి పెంచామన్నారు. ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలుదేశంలోనే వైద్యరంగంలో తెలంగాణలో శుక్రవారం సరికొత్త రికార్డు నమోదైంది. ఒకే రోజు తొమ్మిది ప్రభుత్వ వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభమయ్యాయి. కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలను సీఎం కేసీఆర్ సాక్షాత్తు ప్రారంభించారు.

తెలంగాణ నుంచి ఏడాదికి 10 వేల మంది డాక్టర్లు తయారవుతున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. బోధనా కాలేజీలే కాదు, వాటికి అనుబంధంగా ఆస్పత్రులు కూడా ఉంటాయన్నారు. రాష్ట్రంలో 50 వేల పడకల్ని ఆక్సిజన్ బెడ్స్‌గా మార్చుకున్నాని తెలిపారు. 10 వేల సూపర్ స్పెషాలిటీ బెడ్స్ కూడా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రతి మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు, పారామెడికల్ కోర్సులు అందుబాటులోకి రానున్నట్లు సీఎం తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శాంతికుమారితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, వైద్యఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం పండుగ వాతావరణంలో నిర్వహించింది. మెడికల్ కాలేజీ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఇటీవల మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయా జిల్లా కేంద్రాల్లో జరిగే కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు. కనీసం 15-20 వేల మందితో జిల్లా కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఇందులో యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటుతో పాటు అదనంగా అందుబాటులోకి రానున్న దవాఖానతో విద్యార్థులకే కాకుండా ప్రజలకు కూడా అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందుతాయని తెలిపారు.కేవలం కార్పొరేట్ దవాఖానల్లో మాత్రమే అందుబాటులో ఉండే ప్రపంచ స్థాయి రోబోటిక్ వైద్య సేవలను రాష్ట్ర ప్రభుత్వం నిమ్స్, ఎంఎన్‌జే డిస్పెన్సరీలకు విస్తరించింది. తద్వారా పేద ప్రజలకు నాణ్యమైన, అధునాతన వైద్య సేవలు ఉచితంగా అందుతున్నాయి. నిమ్స్ అభివృద్ధికి సీఎం కేసీఆర్ ఇటీవల రూ.156 కోట్లు మంజూరు చేయడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ ప్రాంతంలో గుండెకాయ లాంటి హైదరాబాద్ వాసుల వైద్య అవసరాలను తీర్చేందుకు జీహెచ్ ఎంసీ పరిధిలోని 6 జోన్లకు 6 డీఎంహెచ్ ఓ పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. గాంధీలో సంతానోత్పత్తి కేంద్రం, అవయవ మార్పిడి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. గాంధీ, నిమ్స్, అల్వాల్‌లో సూపర్‌స్పెషాలిటీ ఎంసీహెచ్‌లు నిర్మాణంలో ఉన్నాయి. జీహెచ్‌ఎంసీలో 350 బస్తీ దవాఖానలను ఏర్పాటు చేశారు. అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉన్న హైదరాబాద్ ను అధునాతన వైద్య సేవలకు కేరాఫ్ అడ్రస్ గా మార్చి మెడికల్ హబ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం విశేషం.

# మాదిగలను విస్మరిస్తే.. తిరుగుబాటు తప్పదు..

**3 వ రోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు..**

**ఆస్పరి(ప్రజాతపన )సెప్టెంబర్ 15**

ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శించి మాదిగలను విస్మరిస్తే వచ్చే ఎన్నికల్లో తిరుగుబాటు తప్పదని ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, సంజప్ప మాదిగ , మండల కన్వీనర్ రామాంజనేయులు, మండల ఇన్చార్జి చిన్న సంజన్న మాదిగ హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఆస్పరి పట్టణం నందు ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ లో చట్టబద్ధత కల్పించాలని కోరుతూ... శుక్రవారం మాదిగల నిరసన దీక్షలను ముడో వ రోజు ఎమ్మార్పీఎస్ యువసేన నాయకులు పూజారి శ్రీనివాస్ ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ మాదిగల



చిరకాల కోరిక అయిన ఏ బి సి డి వర్గీకరణ సాధించేవరకుక పోరాటాల కొనసాగిస్తూనే ఉంటామని తెలిపారు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కాలియా పని చేస్తూ కాలం గడపలనీ చూస్తే ఉద్యమాలు ఉధృతి చేస్తామని హెచ్చరించారు, తక్షణమే పార్లమెంట్లో చట్టబడ్డత కల్పించాలని డిమాండ్ చేశారు,ఈ నిరసన దీక్షలో... ఎమ్మార్పీఎస్ హాలిగెర గ్రామనాయకులు రామాంజనీ పరశు రాముడు, నరసప్ప , లక్ష్మన్న, ఆంజనేయ మాదిగ గిరిబాబు దీక్షలో కూర్చున్నారు, పూజారి మహానంది, తా యన్న, కోదండ రాముడు, హనుమంతు, శివ, రంగస్వామి, తిప్పన్నా ఉరుకుందు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో కలెక్టరు గౌతమి కి వినతిపత్రం

**గుత్తి: (ప్రజాతపన )సెప్టెంబర్ 15**

మండల షాదిఖాన ఫంక్షన్ హాల్ నందు జగనన్న స్పందన కార్యక్రమానికి రాయలసీమ విమోచన సమితి ఆధ్వర్యంలో కలెక్టరు గౌతమి కి వినతిపత్రాన్ని ఇచ్చారు గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా చేసి దీనికి ప్రత్యేక నిధులు కేటాయించాలి.గుత్తి మండలం లోని ప్రభుత్వ గురుకుల పాఠశాల మరియు మోడల్ స్కూల్ మరియు కస్తూర్బా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు సీట్లు పెంచాలని గుత్తి మండలం లో ప్రభుత్వ పాలిటెక్నిక్ మరియు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేయాలని సమస్యలను అనంతపురం జిల్లా కలెక్టర్ గారికి వినతి




పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వైయస్సార్ సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు ,వై రాజశేఖరరెడ్డి మరియు %ఝా వీ=ాూ% రాష్ట్ర కార్యదర్శి అయిన గవ్వల కాశీరావు మరియు %జీఎం% అనంతపురం జిల్లా వైస్ ప్రెసిడెంట్ గురుశంకర్ నాయకులు కోటేశ్వరరావు గోవిందు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ కోసం స్థలం కేటాయించాలని విన్నవించిన పాత్రికేయులు..

**జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుకు అర్జీ ఇచ్చినుప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కరెడ్ల క్రిష్ణ..**

**మైదుకూరు (ప్రజాతపన ) సెప్టెంబర్ 15**

మైదుకూరు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని మైదుకూరు నియోజకవర్గ, మండల పాత్రికేయులు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుకు ఎమ్మెల్యే రఘురాం రెడ్డికి అర్జీ ద్వారా విన్నవించారు.అందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూరాష్ట్ర సమాచార కమీషనర్ నుండి అనుమతి తెచ్చుకుంటే మైదుకూరు మండల కేంద్రంలో తప్పకుండా ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయిస్తామని తెలిపారు. కాగా ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చొరవతోఅప్పటివరకుతెలుగు గంగ క్వార్టర్స్ లో నిరుపయోగంగా ఉన్న ఒక భవనాన్ని లేదా కాళీ అయిన భవనాన్ని ప్రెస్ క్లబ్ నిర్వహణ కోసం



కేటాయించమని మైదుకూరు మున్సిపల్ కమిషనర్ కు ఆదేశించడంతో ఆ మేరకు చర్యలు చేపడతామని కమిషనర్ తెలియజేశారు.ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు కరెడ్ల క్రిష్ణ,బొమ్మిశెట్టి మోహన్,చంద్రమోన్ మురళీకృష్ణ భాస్కర్ రెడ్డి, రామ మోహన్, వర కుమార్, యాపరాల ప్రసాద్, ఓబయ్య, సురేష్, గంగారపు ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి,శివరామిరెడ్డి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తప్పవు

**నందికొట్కూరు సెప్టెంబర్ 14**

నందికొట్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని అక్రమ వెంచర్లపై కఠిన చర్యలు తప్పవని కూడ వైస్ చైర్మెన్ ప్రతాప్ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు శుక్రవారం పురపాలక సంఘము నందు కల అనధికార లే అవుట్లను కూడా మరియు మునిసిపల్ అధికారులు సంయుక్తంగా కలిసి అనాధికారముగా వెలసిన వెంచర్లను తొలగించడము. జరిగినది తెలిపారు కాబట్టి భాగంగా పగిడ్యాల రోడ్డు నందు కల సర్వే నెంటరు. 194/ం యందు 4 ఏకరములు, సర్వే నెంబరు 19, 19, 192/ం మరియు 192/ః యందు 7 ఏకరములు మరియు సర్వే నెంబరు. 189/ః యందు 1.30 ఏకరములను తొలగించడము జరిగినది తెలిపారు. నందికొట్కూరు పురపాలక సంఘము నందు కల అనధికార లే అవుట్ల పై దశల వారీగా చాలా కఠిన మైన చర్యలు చేపట్టబడును అని తెలియజేసినారు. పుర ప్రజలు ఎవరూ కూడా అనధికార లే అవుట్ల యందు ప్లాట్లు కొని మోసపోవద్దు అని విజ్ఞప్తి చేశారు. ఒక వేల అనధికార లే అవుట్ల యందు ప్లాట్లు కొన్నట్లయితే వారికి పురపాలక సంఘం తరపు నుండి ఎలాంటి మౌళిక వసతులు అనగా డ్రైనేజీ కాలువలు, విద్యుత్తు, మంచినీటి సరఫరా ఇలాంటి వసతులు కల్పించబడవు అని తెలియజేయడమైనది. మరియు సదరు అనధికార లే అవుట్ల యందు ఎలాంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు అని తెలియజేయడమైనది.



మరియు లే అవుట్ డెవలపర్స్ ఖచ్చితంగా కూడా, కర్నూలు వారి అనుమతి ప్రకారము లే అవుట్ ను వేయవలసినది గా కోరియున్నారు అలాగే ఒక ప్రణాళికా బద్ధమైన టౌన్ గా అభివృద్ధి చేయడములో అనుమతి పొందిన లే అవుట్లు చాలా కీలకము కావున ప్రతి ఒక్క లేఅవుట్ డెవలపర్స్ ఖచ్చితంగా కూడా వారి లె అవుట్ అనుమతి పొందవలెను అని కోరియున్నారు. ఈ కార్యక్రమములో . కర్నూలు, బి. విజయబాస్కర్, అధికారి, కర్నూలు, ఏ. బాలమద్దయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి, నందికొట్కూరు మరియు వార్డు ప్లానింగు సేక్రటరీలు నందికొట్కూరు పురపాలక సంఘము వారు పాల్గొన్నారు.

# దళిత,బిసి బంధు కాదు....అది గులాబీ బంధు

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి**

**జగిత్యాల**

బడుగులకు రాజ్యాధికారం టిఆర్ఎస్ కాంగ్రెస్ ల బిక్ష కాదని అది అంబేద్కర్ కల్పించిన హక్కు అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్.భోగ శ్రావణి స్పష్టం చేశారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆకర్షితులై జగిత్యాల రురల్ మండలం కండ్లపెల్లికి చెందిన 25 మంది యువకులు శుక్రవారం జగిత్యాల పట్టణంలో డాక్టర్ భోగ శ్రావణి నివాసం కమలానిలయంలో బిజెపిలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ..అనంతరం శ్రావణి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత గెలిపించిన ఎమ్మెల్యేలే ఆమె వెనుక గోతులు తవ్వుతూ ఆమె ఓటమికి కారణమయ్యారని ఆరోపించారు.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత నిర్వాకంతో రాష్ట్రంలో మహిళలు తలెత్తుకోలేని పరిస్థితి ఉందన్నారు.ఎన్నికల నేపథ్యంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో నాయకులు బడుగులపై మొసలి కన్నీరు కారుస్తూ మరోసారి తమ పబ్బం గడుపుకునే కుట్రలకు తెరలేపారని ఆరోపించారు.బడుగులకు రాజకీయ అధికారం టిఆర్ఎస్ కాంగ్రెసుల బిక్ష కాదని అంబేద్కర్ రాజ్యాంగం కల్పించిన హక్కు అని చెప్పారు, టిఆర్ఎస్ కాంగ్రెస్ లకు బడుగుల పై నిజమైన ప్రేమ ఉంటే బిసి, ఎస్సీలకు జనరల్ స్థానాలు కేటాయించి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని శ్రావణి సవాల్ విసిరారు, రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్ ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తున్నామని నమ్మబలికి ఆ తరువాత టిఆర్ఎస్ బి.ఫారం ఇవ్వకుండా లోపాయకారిగా జీవన్ రెడ్డి ని గెలిపించి బీసీ బిడ్డను మోసం చేసిన టిఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలను

ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అసెంబ్లీలో బిల్లులు పాస్ చేయించుకునేందుకు కేటీఆర్ జీవన్ రెడ్డి ని పొగుడుతారని, కానీ



జగిత్యాలలో కవిత అదే జీవన్ రెడ్డి ని తిడతారని వీరి ద్వంద వైఖరిని ప్రజలు గంనిస్తున్నారని అన్నారు.కుటుంబ రాజకీయాలపై కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ వాళ్ళు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించడమే అవుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది దళిత బంధు, బీసీ బంధు కాదని అది గులాబి బంధు అని అన్నారు, కేవలం గులాబీ పార్టీ వాలకే ఈ బంధు లు అందుతున్నాయి, గ్రామాలలో కొంతమంది లబ్ధిదారులను అరుహులుగా ప్రకటించాలి అంటే గులాబీ కండువా కప్పుకోవాలి అని బెదిరింపులకు పాల్పడుతున్నారు అని అన్నారు.రాళ్ల వాగు ప్రాజెక్టు గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇప్పుడు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఏటీఎంగా మారిందని విమర్శించారు.జగిత్యాల ప్రజలు చాలా విజ్ఞులు రానున్న రోజుల్లో ఆ రెండు పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు...ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు వీరబతిని అనిల్, జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు నలువాల తిరుపతి,పట్టణ జనరల్ సెక్రెటరీ ఆముద రాజు, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇత్తినేని రమేష్, బీజేవైఎం యువమోర్చా ఉపాధ్యక్షులు బొడ్డు మహేష్,నాయకులు గంగాధర్, కత్తి మొగిలి, మల్లికార్జున్, ఎనగందుల సంతోష్, సాయి నిఖిల్ బొడ్డు, సుధాకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు

**నంద్యాల**

వైద్య విద్యా రంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టి ఖచ్చితమైన అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలను విజయనగరం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ ద్వారా ప్రారంభిస్తున్న కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మెడికల్ కళాశాలలోని లెక్చరర్ గ్యాలరీలో వర్చువల్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి తో పాటు ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్ర బోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, నంద్యాల ఎంపి.పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాఖ్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మునిసిపల్ చైర్పర్సన్ మాబున్నిసా, మైనారిటీ సంక్షేమ అభివృద్ధి సలహాదారు హాబీబుల్లా, మార్క్ ఫెడ్ చైర్మన్ పి.పి. నాగిరెడ్డి, వ్యవసాయ సహాయక కార్యదర్శి గంగుల ప్రభాకర్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికి ఆంధ్రప్రదేశ్ లో 11 మెడికల్ కాలేజీలు మాత్రమే వుండేవని...ఈ నాలుగేళ్లలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి మరో 17 మెడికల్ కాలేజీలు మంజూరు చేసి... నేడు 5 కాలేజీలు ప్రారంభించడం చారిత్రాత్మక విషయమన్నారు. గతంలో ఎవరూ ఆలోచన చేయని విధంగా సి.యం ముందు ఆలోచనతో వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఆరోగ్యశ్రీ తో పాటు ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులో కనివినీ ఎరుగని రీతిలో ఖాళీలన్నీ భర్తీ చేశామని మంత్రి వివరించారు.

# సాగునీటి అవసరాల కంటే త్రాగునీటి అవసరాలకు అధిక ప్రాధాన్యత

**చిత్తూరు, సెప్టెంబర్ 15:**

జిల్లాలో సాగునీటి అవసరాల కంటే త్రాగునీటిఅవసరాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కె.నారాయణస్వామి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం జడ్పీ సమావేశపు మందిరంలో ఇరిగేషన్ అడ్వైసరీ కమిటీ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశాలు జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ అధ్యక్షతన నిర్వహించగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర అటవీ, ఇంధన, విద్యుత్, శాస్త్ర సాంకేత, పర్యావరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

వీరితో పాటు చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డప్ప,జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎం ఎల్ సి భరత్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, డి ఎఫ్ ఓ చైతన్య కుమార్ రెడ్డి, డి ఆర్ ఓ ఎన్.రాజశేఖర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రామచంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ లు రమ్య, ధనుంజయ రెడ్డి, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ చైర్ పర్సన్ శాంతి, డి సి సి బి చైర్ పర్సన్ రెడ్డమ్మ,ఇరిగేషన్ ఎస్ ఈ విజయ కుమార్ రెడ్డి,హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ ఈ రాజ గోపాల్, జడ్పీ సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ, మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, డ్వామా పి డి గంగాభవానీ, ఎ పి ఎస్ పి డి సి ఎల్ ఎస్ఈ కృష్ణారెడ్డి, చిత్తూరు, నగరి ఆర్డిఓ లు రేణుకా, సుజన, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, సంబంధింత అధికారులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**ఉప ముఖ్యమంత్రి కామెంట్స్:**

జిల్లాలో సాగునీటి అవసరాల కంటే త్రాగునీటి అవసరాలకు అధిక ప్రాధాన్యత 2023-24 ఫసలీ 1,434 రబీ సాగుకు గానూ చెరువుల నుండి త్రాగు నీటి సరఫరా, నీటి పారుదలకు సంబంధించిన అంశాల పై చర్చించడం జరిగిందని, జిల్లాలో త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకునేలా తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

రాష్ట్ర అటవీ, ఇంధన, విద్యుత్, శాస్త్ర సాంకేత, పర్యావరణ, భూగర్భ గనుల శాఖ మంత్రి కామెంట్స్:

కుప్పం నియోజకవర్గంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అందించడంలో భాగంగా హంద్రీ ? నీవా కాలువ పనులను పూర్తి చేసి త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్ మోహన్ రెడ్డి ద్వారా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. హంద్రీ ? నీవా కాలువ ద్వారా దాదాపుగా వంద చెరువులను నింపుతూ కుప్పం నియోజకవర్గానికి గల నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కారించడం జరుగుతుందని, యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని, త్వరలో ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా కుప్పం నియోజకవర్గానికి నీటిని అందించే కార్యక్రమాన్ని ప్రారంభించుకుంటామని తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ ద్వారా అందిన సమస్యల పరిష్కారానికి వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలైన పశుసంవర్ధక, ఉద్యాన శాఖ, ఇతర సంబంధిత జిల్లా అధికారులకు జిల్లా యంత్రాంగం ద్వారా తగు సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని, ఇరిగేషన్ అడ్వైసరీ కమిటీ ద్వారా అందిన మైనర్, మీడియం ఇరిగేషన్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారం దిశంగా అడుగులు వేస్తామని తెలిపారు.బైరెడ్డిపల్లి, వి.కోటమండలాలకు త్రాగునీరు అందించడంలో భాగంగా కైగల్ నది పై రిజర్వాయర్ ను నిర్మించుటకు రూ.20.50 కోట్లతో, కుప్పం నియోజకవర్గ పరిధిలోని పాలార్ నది వద్ద చెక్ డ్యామ్ లు నిర్మించుటకు అవసరమయ్య ఖర్చుల అంచనాలను సిద్ధం చేసి పరిపాలనా మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపడమైనదని తెలిపారు. నలగాంపల్లి వద్ద గల గంగమ్మ శిరసు వంక పై రిజర్వాయర్ నిర్మించి పలమనేరు పట్టణానికి త్రాగు నీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. చిత్తూరు, పూతలపట్టు శాసన సభ్యుల అభ్యర్థన మేరకు పూతలపట్టు మండలం చామంతి పురం వద్ద వై. యస్. ఆర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ఏర్పాటుకు అవసరమైన అంచనా ఖర్చులను తయారు చేయాలని తెలిపారు. కుప్పం బ్రాంచ్ కెనాల్ నుండి గ్రావిటీతో యమనూరు వద్ద గల 1 టిఎంసి సామర్థ్యం గల రిజర్వాయర్ కు నీటిని అందించుటకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడమైనదని తెలిపారు.

## చేతబడి అనుమానంతో ఇద్దరిని పట్టుకున్న గ్రామస్థులు

**మెదక్**

మెదక్ జిల్లాలో దారుణం జరిగింది. చేతబడి చేస్తున్నారని గ్రామస్థులు ఇద్దరిని చెట్టుకు కట్టేసి బంధించారు. నర్సాపూర్ (మం) పాప్య తండాలో ఘటన జరిగింది. గురువారం అమావాస్య కావడంతో తండాలో గుర్తు తెలియని వ్యక్తులు పలువురి ఇంటి ముందు నిమ్మకాయలు, పసుపు కుంకుమ చల్లారు. అదే రాత్రి అనుమానాస్పదంగా తిరుగుతున్న నరేష్, భాస్కర్ అనే ఇద్దరు వ్యక్తులు పట్టుకున్నారు. మంత్రాలు చేస్తున్నారన్న అనుమానంతో ఇద్దరిని చెట్టుకు కట్టేసారు.

## ఆర్టీసీ ఉద్యోగుల ధర్నా

**మంథని**

ఆర్టీసీ రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా మంథని డిపో గేట్ వద్ద శుక్రవారం పలు డిమాండ్ లతో కూడిన బ్యాడ్జిలు ధరించి ఆర్టీసీ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో కార్యదర్శి రాపెల్లి రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం లో విలీనానికి ముందే 2017, 2021 పేస్కేల్స్ అమలు చేయాలని, అదేవిధంగా 2013 పిఆర్సికి సంబంధించి బాండ్ డబ్బులు ఇప్పించాలని ఆయన కోరారు. అదేవిధంగా సిసిఎస్ డబ్బులు వడ్డీతో సహా చెల్లించాలని, ఎస్అర్బిఎస్,ఎస్బిటి మరియు పిఎఫ్ బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్టీసీ జేఏసీ నాయకులు పల్లెర్ల ఆంజనేయులు, రాజయ్య, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## అగ్రకుల నేతల పార్టీల దిష్టిబొమ్మల దగ్ధం

**మంథని**

మంథని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, పలు అగ్రకుల నేతల పార్టీల దిష్టిబొమ్మను ధర్మ సమాజ్ పార్టీ ప్రతిపాదిత ఎమ్మెల్యే అభ్యర్థి చిట్యాల శ్రీనివాస్ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు శాతం లేని అగ్రకులాలకు నాయకత్వం వహించే అర్హత లేదని, తక్షణమే అగ్రకుల నేతలు తమ అధినేత పదవికి రాజీనామా చేసి పార్టీ అధినేతగా బహుజన కులానికి చెందిన వ్యక్తిని నియమించాలని, ముఖ్యమంత్రి అభ్యర్థిగా దళిత వ్యక్తిని ప్రతిపాదించాలని ఈ కార్యక్రమంలో నియోజకవర్గ డిఎస్పి పార్టీ నాయకులు కోరాళ్ల శ్యామ్, పేట మహేష్, రవీందర్, శ్రీకాంత్, రమేష్ , పులి రాజు, శ్రీధర్, ప్రణీత్ సుశాంత్, నవీన్, మహేష్ తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ తో కలిసేదే లేదు-కిషన్ రెడ్డి

**హైదరాబాద్**

తెలంగాణాలో అసీంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ పార్టీలలో భయం ఎక్కువవుతోంది. ఈసారి జరగనున్న ఎన్నికలు అన్ని పార్టీలకు చాలా కీలకం కానున్నాయి. ఒకవేళ కేసీఆర్ సారధ్యంలోని బీఆర్ఎస్ మళ్ళీ గెలిస్తే ఇక బీజేపీ, కాంగ్రెస్ లు తట్ట బుట్ట సర్దుకోవాల్సిందే, భవిష్యత్తులో ఇక కేసీఆర్ ను టచ్ చేసే అవకాశమే ఉండదు. అందుకే కాంగ్రెస్ మరియు బీజేపీలు గట్టిగా కేసీఆర్ ను ఓడించాలని విడివిడిగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక తాజాగా బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ మాపై ప్రచారం చేస్తున్నట్లుగా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ , బీజేపీ లు కలిసి పోటీ చేయడం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇది ముమ్మాటికీ తప్పు ప్రచారమేనని కిషన్ రెడ్డి గట్టిగా చెప్పారు. తెలంగాణాలో మా పోరు ఏకపక్షముగానే సాగుతుందని.. ఎవ్వరితోనూ పొత్తులు పెట్టుకోవలసిన అవసరం లేదన్నారు కిషన్ రెడ్డి.

## వైకాపా ప్రభుత్వానిదే తప్పిదం ఎంపి రఘురామకృష్ణంరాజు వ్యాఖ్య

**న్యూ ఢిల్లీ**

స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్ర బాబు అరెస్టు నేపథ్యంలో వైసీపీ ఎంపీ రఘురామకృష్ణంరాజు సంచలన వ్యా ఖ్యలు చేశారు. ఈ కేసులో తమ ప్రభు త్వమే నూటికి నూరు శాతం దోషి అని తేల్చారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఫైలు లేకుండానే కేసు నమోదు చేయ డం ఏమిటంటే ప్రశ్నించారు.ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్మెంట్ కేసు పూర్తిగా డొల్ల అని.. ఈ కేసు దెబ్బకు తమ పార్టీ గుల్ల అవుతుందని ఎద్దేవా చేశారు.దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రధాని నరేం ద్ర మోడీ నేతృత్వంలో జీ20 సదస్సు జరుగుతుంటే? ఆ సమయంలోనే స్కి ల్ డెవలప్మెంట్ కేసు అంటూ చంద్ర బాబు నాయుడును అరెస్టు చేశారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు అరెస్టు నేపథ్యమే ప్రముఖంగా మారి జీ20 సదస్సును పట్టించుకున్న వారే లేకుండా పోయారు. మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టు చేయడం తో తమ వైసిపి ప్రభుత్వం భూస్తాపితం కావడం తప్పదన్నారు.

## కవిత కేసు ఈనెల 26 కు వాయిదా

శుక్రవారం నాడు సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కేసు విచారణ జరిగింది. లిక్కర్ కేసులో తనకు ఈడీ ఇచ్చిన సమన్లు రద్దు చేయాలని సుప్రీం కోర్టును కవిత ఆశ్రయించిన విషయం తెలిసిందే. తనపై ఎలాంటి బలవంతపు చర్యలూ ఈడీ తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును కవిత కోరారు. జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ ధర్మాసనం కవిత కేసును విచారిస్తోంది.

# తెలుగు తమ్ముళ్లలో కొత్త టెన్షన్...

**విజయవాడ, సెప్టెంబర్ 15:**

ఏపీలో స్కిల్ స్కాం కేసు హీటెక్కిస్తుంది. తాజాగా సీఐడీ చీఫ్ చూపించిన సంతకాలు, చెబుతున్న రహస్యాలు.. టీడీపీని కలవరానికి గురిచేస్తున్నాయి. లోకేష్ పాత్రపై విచారణ చేస్తామడంపై ఆపార్టీలో అలజడి నెలకొంది. బెయిల్ కోసం ఏసీబీ కోర్టులో వేర్వేరుగా రెండు పిటిషన్లను దాఖలు చేశారు చంద్రబాబు తరపు లాయర్లు. వాటికి కౌంటర్ పిటిషన్లు దాఖలు చేయనుంది సీఐడీ. విచారణపై ఉత్కంఠ నెలకొంది.ఆంధ్రప్రదేశ్‌లో స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసు సంచలనం సృష్టిస్తుంది. నిందితునిగా మాజీ సీఎం చంద్రబాబు పేరును చేర్చారు. ఏసీబీ కోర్టుకు ఇచ్చిన 28 పేజీల రిమాండ్ రిపోర్ట్ లో నారా లోకేశ్ పేరును ప్రస్తావించారు. రిపోర్ట్ లో లోకేశ్ పేరు చేర్చుతూ.. స్కాంలో ఆయన పాత్రపై విచారణ చేస్తామని చెప్పారు ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్. స్కిల్ కేసులో మొత్తం 10 కీలక అంశాలు ఉన్నాయని, అందులో ప్రమేయం ఉన్న వాళ్లందరికీ శిక్ష పడుతుందన్నారు. ఇప్పటికే రిమాండ్ రిపోర్ట్ లో లోకేశ్ పేరు ఉండగా.. తాజా లోకేశ్ ను విచారణకు పిలుస్తామని.. లోకేష్ పాత్రపై దర్యాప్తు చేస్తామని జరుపుతామన్నారు.రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును కలిసిన పవన్ కల్యాణ్.. ఎక్కడైనా బాబు సంతకాలు ఉన్నాయా? ప్రూఫ్ లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పవన్ చేసిన వ్యాఖ్యలకు సైతం సీఐడీ చీఫ్ కౌంటర్ ఇచ్చారు. చంద్రబాబు ఎక్కడెక్కడ సంతకాలు చేశారు, ఎప్పుడు పెట్టారన్న విషయాలను మీడియాకు వెల్లడించారు. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టులో వేర్వేరుగా రెండు పిటిషన్లను దాఖలు చేశారు. బెయిల్, మధ్యంతర బెయిల్ కోసం రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. సీఐడీకి నోటీసులు ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. దీంతో సీఐడీ ఇవాళ కౌంటర్ దాఖలు చేయనుంది. ఈ పిటిషన్లు రేపు విచారణకు వచ్చే అవకాశముంది.ఇక ఏసీబీ రిమాండ్ ఆర్డర్లను కొట్టేయాలని ఏపీ హైకోర్టులో చంద్రబాబు ఇప్పటికే క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన హైకోర్టు.. ఇరువైపులా వాదనలు వినాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. సీఐడీని కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించిన న్యాయమూర్తి.. ఈ నెల 19కి విచారణను వాయిదా వేశారు. అలాగే చంద్రబాబును కస్టడీకి ఇవ్వాలంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ విషయంలోనూ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. సెప్టెంబరు 18 వరకు సీఐడీ కస్టడీ పిటిషన్‌పై విచారణ చేపట్టొద్దని ఏసీబీ కోర్టును ఆదేశించింది.

# పొత్తులతో మారనున్న రాజకీయ ముఖచిత్రం

**విజయవాడ, సెప్టెంబర్ 15:**

సంక్షోభంలో అవకాశాలను వెదుక్కుంటానని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చెబుతూ ఉంటారు. ఇప్పుడు జనసేనతో పొత్తు ఖరారు విషయంలో చంద్రబాబు వ్యూహం చూస్తే అది నిజమేనని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంలో స్కాం జరిగిందని చంద్రబాబును అరెస్ట్ చేశారు. ఆయనను రిమాండ్‌కు పంపారు. అదే సమయంలో అసలు డబ్బులు దుర్వినియోగం అయ్యాయని కానీ.. అవి చంద్రబాబుకు వచ్చాయని చిన్న ఆధారం కూడా లేదని టీడీపీ గట్టి వాదన వినిపిస్తోంది. జాతీయ స్థాయిలో చంద్రబాబుకు మద్దతు లభించింది. రాజకీయ కక్ష సాధింపుల కోసమే అరెస్ట్ చేశారని దాదాపుగా ఏకాభిప్రాయంతో నేతలు ఖండించారు. ఇలాంటి సమయంలో పవన్ కల్యాణ్.. రాజమండ్రిలో చంద్రబాబుతో ములాఖత్ అయి పొత్తులను ప్రకటించడం సంచలనంగా మారింది. టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తాయా లేదా అన్న సందిగ్ధం కొంత కాలం నుంచి ఉంది. చంద్రబాబు, పవన్ ఇద్దరూ రెండు, మూడు సార్లు సమావేశం అయ్యారు కానీ స్పష్టత రాలేదు. పొత్తుల ప్రకటనకు ఓ గట్టి సందర్భం అవసరం వచ్చింది. అది చంద్రబాబు అరెస్ట్ కన్నా గొప్ప టైమింగ్ ఉండదని డిసైడయ్యారు. హైకోర్టులో క్వాష్ పిటిషన్‌పై కౌంటర్ కు ప్రభుత్వం రెండు వారాల సమయం కావాలని అడగడం.. ఒక్క వారం హైకోర్టు గడువు ఇవ్వడంతో చురుగ్గా స్పందించారు. ములాఖత్ తర్వాత పొత్తుల ప్రకటన చేయాలని డిసైడయ్యారు. ఆ మేరకు అనుకున్న టెంపోను కొనసాగిస్తూ పొత్తుల ప్రకటన చేశఆరు. పవన్ కళ్యాణ్ సినిమాల్లో చెప్పిన ఈ డైలాగు పొలిటికల్ లైఫ్ లో కూడా వర్కవుట్ అవుతుందా. ఈ రోజు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతో రాజమండ్రిలో జైల్ లో ములాఖత్ తర్వాత జనసేన కీలక నిర్ణయం ప్రకటించింది. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై పొత్తులపై ప్రకటన చేశారు. చంద్రబాబు లాంటి సీనియర్ నాయకుడిని అలా జైల్లో పెట్టడం కేవలం వైసీపీ కక్ష సాధింపుకు నిదర్శనమంటూనే ఇన్నాళ్లుగా మనసులో ఉన్న మాటను బయటకు చెబుతున్నట్లు పవన్ కళ్యాణ్ పొత్తులపై క్లారిటీ ఇచ్చారు. ఈ నిర్ణయం కేవలం జనసేన, టీడీపీ భవిష్యత్తు కోసం కాకుండా రాష్ట్రం భవిష్యత్తు కోసం అని పవన్ చెబుతున్నారు.టీడీపీ ప్రస్తుతం కష్టాల్లో ఉంది. ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆయన నలభై ఐదేళ్ల పొలిటకల్ కెరీర్ లో ఎన్నడూ ఎదుర్కోని ఇబ్బందుల్లో ప్రస్తుతం ఉన్నారు. మరో వైపు ఆ పార్టీ భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ విజయవంతంగా నడుస్తున్న యువగళాన్ని అర్ధాంతరంగా ఆపేయాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయి. ఇలాంటి టైమ్ లో పవన్ కళ్యాణ్ తీసుకున్న ఈ నిర్ణయం ఓ బలమైన ప్రతిపక్షాన్ని తయారు చేసి..రానున్న ఎన్నికల్లో వైసీపీ ఓటమే లక్ష్యంగా పని చేయనుందా. లేదా సినిమా డైలాగులకు సంబంధం లేని పొలిటికల్ కెరీర్ లో ఈ నిర్ణయం అలజడి రేపనుందా..వేచి చూడాల్సిందే.

# విపక్షాలను ఏకం చేస్తున్న జగన్

**విజయవాడ, సెప్టెంబర్ 15:**

అక్టోబర్ 18, 2022 సరిగ్గా ఇక్కడే మొదలైంది పవన్ కళ్యాణ్- టీడీపీ కలిసి ఎన్నికలు వెళ్తున్నాయనే స్పష్టత వచ్చిన రోజు. దానికి రెండు రోజుల ముందు పవన్ కళ్యాణ్ విశాఖలో పర్యటించారు. అయితే ఆయన పర్యటనను పోలీసులు అడ్డుకున్నారు. కనీసం ప్రజల్లోకి వెళ్లే అవకాశం కూడా ఇవ్వకుండా వైసీపీ నాయకులు, సీఎం జగన్ అరాచక పాలన చేస్తున్నారంటూ పవన్ కళ్యాణ్ మండిపడ్డారు. హోటల్ రూమ్ నుంచే జనసేన కార్యకర్తలకు అభివాదం చేసి తిరిగి వచ్చిన పవన్..ఆ తర్వాత అక్టోబర్ 18న మంగళగిరిలో జరిగిన పార్టీ కార్యకర్తల మీటింగ్ లో వైసీపీ శ్రేణులపై తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. అప్పటివరకూ పవన్ కళ్యాణ్ ఎప్పుడూ వాడని భాషతో వైసీపీ నాయకులను నానా బూతులు తిట్టారు.అదే రోజు సాయంత్రం పవన్ కళ్యాణ్ ను కలిసి సంఘీభావం ప్రకటించారు చంద్రబాబు. ప్రతిపక్షాలపై సీఎం జగన్ చూపిస్తున్న నియంతపూర్వక వైఖరిని ఖండించిన చంద్రబాబు..ఎన్నడూ పెద్దగా అరవని పవన్ కళ్యాణ్ నోట బూతులు వినటం ఫస్ట్ టైమ్ అంటూ ఛలోక్తులు విసిరారు. అప్పుడే పొత్తు ఉంటుందా కలిసి పోటీ చేస్తున్నారన్న ప్రశ్నలకు ఇది ప్రజాస్వామ్యం కోసం పోరాటం అంటూ తప్పించుకుంటూనే పరోక్ష సంకేతాలు పొత్తుపై ఇచ్చారుఆ తర్వాత జనసేన వారాహియాత్రకు ముందు పవన్ కళ్యాణ్- చంద్రబాబుల భేటీ జరిగింది. వారాహియాత్ర షెడ్యూల్ టీడీపీనే ఇచ్చిందని వైసీపీ నేతలు కామెంట్లు కూడా చేశారు. ఆ తర్వాత ఎన్డీయే దేశవ్యాప్తంగా తమ అనుకూల పార్టీలతో నిర్వహించిన సమావేశానికి పవన్ కళ్యాణ్ కు మాత్రమే తెలుగు రాష్ట్రాల నుంచి ఆహ్వానం అందింది. టీడీపీకి అలాంటి ఆహ్వానం లేకపోవటంతో చంద్రబాబుతో పొత్తుకు బీజేపీ సముఖంగా లేదా..కనుక జనసేన తో కూడా పొత్తు లేదా అనే అనుమానాలు మొదలయ్యాయి. కానీ చంద్రబాబు అరెస్ట్ తో సమీకరణాలు మారిపోయాయి. అదే రోజు మంగళగిరి వచ్చేందుకు ప్రయత్నించిన..పవన్ కళ్యాణ్ ను సరిహద్దుల్లో అడ్డుకోవటం..అక్కడ నుంచి పాదయాత్ర చేస్తానంటూ పవన్ కళ్యాణ్ పోలీసులతో వాగ్వాదానికి దిగటం..రోడ్డుపై పడుకోవటం పెద్ద రచ్చే జరిగింది ఆరోజు రాత్రి. చంద్రబాబు కోసమే పవన్ కళ్యాణ్ ఇలా ప్రవర్తిస్తున్నారని ఆయన అరెస్ట్ తోనే ఇంత ఆవేశానికి లోనయ్యారని వైసీపీ శ్రేణులు విమర్శించాయి. చంద్రబాబుతో రాజమండ్రి సెంట్రల్ జైల్ లో ములాఖత్ ఇక ఈ తరహా ఆరోపణలకు తెరదించేశారు పవన్ కళ్యాణ్. బీజేపీ సంగతి తనకు తెలియదు కానీ టీడీపీ మాత్రం వచ్చే ఎన్నికల్లో పొత్తు పెట్టుకుంటామని ప్రకటించేశారు జనసేనాని. జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా వైసీపీ ని ఎదుర్కోవాలో..ఎన్నికలకు ఎలా సమాయత్తం కావాలో నిర్ణయించుకుంటామని స్పష్టమైన ప్రకటన చేశారు. అలా విశాఖ అడ్డుకోవటాలతో మొదలైన జనసేన-టీడీపీ పొత్తుల చర్చ.. పవన్ ప్రకటనతో ఫుల్ క్లారిటీని సంతరించుకుంది.

# మూలధన వ్యయంలో నూతన గరిష్ఠ రికార్డు నెలకొల్పిన దక్షిణ మధ్య రైల్వే

**సికింద్రాబాద్**

దక్షిణ మధ్య రైల్వే విభాగం మూల ధన వ్యయంలో నూతన రికార్డు నెలకొల్పింది. ప్రస్తుత ఆర్థిక సం. మొదటి 5 నెలల్లో వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించిన మూలధన వ్యయం రూ. 8,286 కోట్లు. దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో మొదటి ఐదు నెలల్లో అనగా ఆగస్టు 2023 వరకు వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల అమలులో 54% కంటే ఎక్కువ మూలధన నిధుల వ్యయం (కాపెక్స్) తో గణనీయమైన పురోగతిని సాధించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో అనగా, 2022-23లో ఆగస్టు వరకు మూలధనం కింద నిధుల ఖర్చు 34% మాత్రమే .

దక్షిణ మధ్య రైల్వేకు 2023-24 సంవత్సరానికి సవరించిన బడ్జెట్లో రూ. 15,258 కోట్లు అత్యధిక నిధులు మంజూరు అయ్యాయి.

దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో 54% కంటే ఎక్కువ మూలధన వ్యయంతో రికార్డు సాధించగలిగింది, తద్వారా అనేక మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను వేగంగా అమలు చేయడానికి ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నది. కొత్త మౌలిక సదుపాయాల కల్పన మరియు వివిధ కొత్త లైన్లకు చివరి మైలు వరకు అనుసంధాన్నిఅందించడం అధిక ప్రాధాన్యత ఇవ్వబడింది

## విశాఖకు టీ సుబ్బి రామిరెడ్డి

**విశాఖపట్నం**

మాజీ మంత్రి, ఎంపి టి సుబ్బిరామి రెడ్డి విశాఖ చేరుకున్నారు. అయనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. టి సుబ్బిరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలను టి ఎస్ ఆర్ బంగ్లాలో అయన అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఏర్పాటు చేసారు.

సుబ్బి రాంరెడ్డి మాట్లాఉతూ మహాశివరాత్రికి విశాఖపట్నం ప్రజలకి ప్రతి సంవత్సరం వైభవంగా ఏర్పాట్లు చేస్తాము. సెప్టెంబర్ 17 నా జన్మదిన వేడుకలను ప్రజలందరూ ఎంతో ఆనందంగా విశాఖ లో జరుపుకుంటారు. సెప్టెంబర్ 16 ,17 కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్ లో నేను పాల్గొంటానని అన్నారు.

## ప్రమాదం నుంచి తప్పించుకున్న కార్పోరేటర్లు

**విశాఖ పట్నం**




స్టడీ టూర్ పేరిట జమ్మూ కాశ్మీర్ లో పర్యటిస్తున్న విశాఖ కార్పో రేటర్లు ప్రమాదం నుండి తప్పించుకు న్నారు. కార్పోరేటర్ల బస్సు రోడ్డు ప్రమా దానికి గురయ్యింది. ప్రస్తుతం స్టడీ టూరులో భాగంగా జమ్మూ కాశ్మీర్ లో పర్యటిస్తున్న విశాఖ కార్పోరేటర్ల బస్సు ప్రమాదానికి గురయ్యింది. కాట్రా నుం డి జమ్మూకు 70 మంది కార్పోరేటర్లతో వెళుతున్న బస్సు మరో బస్సును ఢీకొట్టి ఫుట్ పాత్ పైకి దూసుకెళ్లింది. అయితే ఈ ప్రమాదం నుండి కార్పో రేటర్లంతా సురక్షితంగా బయటప డ్డారు. ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాలేదు.అయితే ప్రమాదానికి గురయి న కార్పోరేటర్ల బస్సు స్వల్పంగా దెబ్బ తింది. దీంతో బస్సు రిపేర్ అనంతరం అదే బస్సులో విశాఖ కార్పోరేటర్లు జమ్మూకు చేరుకున్నారు.ఈ నెల 10న విశాఖపట్నం కార్పోరేటర్లు జమ్మూ కాశ్మీర్ తో పాటు పంజాబ్ పర్యటనకు బయలుదేరారు. వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించడంతో పాటు ఆయా రాష్ట్రాల పరిస్థితులు, ప్రజల జీవన విధానంను, పాలనను పరిశీలిస్తున్నారు.

## కుళ్లిపోయిన మహిళ మృతదేహం లభ్యం

**కామారెడ్డి**

కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి పక్కనగల డబుల్ బెడ్రూంలో కుళ్ళిపోయిన ఓ మహిళ మృతదేహం లభ్యమైంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటనా స్థలానికి దేవునిపల్లి ఎస్ఐ రాజు, కామారెడ్డి సీఐ శ్రీనివాస్ గౌడ్ చేరుకొని మహిళ మృతదేహాన్ని మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామానికి చెందిన శ్రీగాదా అరుణ(32) గా గుర్తించారు.ఈనెల నాలుగవ తారీఖున అరుణ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.పోలీసులు, స్థానికులు ఇచ్చిన సమాచారంతో మృతురాలు కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటనా స్థలానికి చేరుకొని మహిళ మృతదేహాన్ని గుర్తించి బోరున విలిపించారు. అనంతరం స్థానిక కామారెడ్డి రూరల్ సిఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 4వ తారీఖున దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు తెలిపారు. ఎవరైనా హత్య చేసి ఉండొచ్చని బంధువులు, పోలీసులు అనుమానిస్తున్నారు సంఘటనా స్థలంలో డాగ్ స్క్వాడ్ సిబ్బందితో విచారణ చేపట్టారు.

## జంగమోనిపల్లి గ్రామ లో కాంగ్రెస్ ప్రచారం

**నాగర్ కర్నూల్**

నాగర్కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి మండలము జంగమోనిపల్లి గ్రామ లో కాంగ్రెస్ ప్రచారం ముంబరంగ కొనసాగింది. గ్రామంలోని యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామము నుండి స్టేజి వరకు ట్రాక్టర్లు బైకులతో కాంగ్రెస్ జెండాలతో రెపరెపలాడుతూ ర్యాలీగా వచ్చి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్టే రాముడు ఆధ్వర్యంలో ర్యాలీగా గ్రామానికి వెళ్లి డప్పు చప్పులతో ఎంతో ఉత్సాహంగా ఎడ్ల బండి పై వారి ర్యాలీగా గ్రామానికి తీసుకువెళ్లారు . గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ గెలిచిన వెంటనే అనుకున్న ప్రకారం ప్రజలకు అన్ని విధాల ఆదుకుంటానని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ హాయంలో జరిగిందని ఇంతవరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడూరు జడ్పిటిసి, నాగర్కర్నూల్ వైస్ ఎంపీపీ, నాయకులు వెంకటాయ గౌడు, బిచ్చిరెడ్డి .నిరంజన్ ,బాల గౌడు ,నరేందర్, శివారెడ్డి ,శ్రీను, ప్రకాష్, తదితరులు యువకులు మహిళలు పాల్గొన్నారు.


## తిరుమలంపాలెంలో ఉద్రిక్తత

**ఏలూరు**

ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెంలో ఉద్రిక్తత నెలకొంది. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా మారంపల్లి నుంచి ద్వారకాతిరులకు టిడిపి శ్రేణులు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రగా వస్తున్న టిడిపి నాయకుల్ని కార్యకర్తలను పోలీసులు అడ్డగించారు. శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రను ఎందుకు అడ్డుకుంటున్నారని టిడిపి నాయకులు ప్రశ్నించారు. టిడిపి నాయకులు అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో పోలీసులకి టిడిపి నాయకులు మధ్య తీవ్రవాగ్వాదం, తోపులాట జరిగింది. పాదయాత్రను మాత్రం ఆపమని టిడిపి కార్యకర్తలు అంటున్నారు.

# బాలయ్య.. ఇక ఫుల్ చార్జ్...

**రాజమండ్రి, సెప్టెంబర్ 15:**



త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా పరామర్శ యాత్ర చేస్తానని కూడా ప్రకటించేశారు. చంద్రబాబు అరెస్ట్‌ని తట్టుకోలేక చనిపోయినవారి కుటుంబాలను, పోలీస్ లాఠీఛార్జ్‌లో తీవ్రంగా గాయపడ్డవారిని పరామర్శించాలన్నది ఆ యాత్ర లక్ష్యం. బాలయ్య చాలా ఏళ్ల నుంచి పాలిటిక్స్‌లోనే ఉంటున్నా? సందర్భం వచ్చినప్పుడు తప్ప పార్టీ వ్యవహారాల్లో పెద్దగా జోక్యం చేసుకోలేదు. మీటింగ్స్ ఉంటే హాజరవడం, నియోజకవర్గ పనులు చూసుకోవడం వరకే పరిమితం అయ్యారాయన. కానీ.. ఇప్పుడు పరిస్థితులు తిరగబడ్డాయి.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్ట్ తర్వాత.. పార్టీ కార్యకలాపాల్లో కీలకంగా మారిపోయారు బాలకృష్ణ. శనివారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి స్పెషల్ ఫ్లైట్‌లో హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చిన దగ్గరి నుంచి పూర్తి స్థాయి పొలిటికల్ లీడర్ రోల్‌లోకి వెళ్ళిపోయారు. అరెస్ట్‌ను నిరసిస్తూ.. టీడీపీ బంద్‌కు పిలుపునివ్వడం, దానికి సంబంధించిన వ్యవహాలాను టీడీపీ హెడ్డాఫీస్ నుంచి సమీక్షించడం లాంటి పనుల్లో మునిగిపోయారు. మామూలుగా అయితే అక్కడికి చాలా అరుదుగా వెళు ంటారాయన. ముఖ్యమైన సమావేశా లుంటే రావడం, పని చూసుకుని వెళ్లడం వరకే పరిమితం అయ్యేవారు. ఇంకా గట్టిగా మాట్లాడుకుంటే.. అసలు కొన్ని జిల్లాలకు అధ్యక్షులెవరో తెలిసి ఉండకపోవచ్చంటున్నాయి పార్టీ వర్గాలు. అలాంటి వ్యక్తి ఇప్పుడు పూర్తిగా పార్టీ వ్యవహారాల పర్యవేక్షణలో మునిగిపోయారు. చంద్రబాబు అరెస్ట్ అవడం, లోకేష్ కూడా రాజమండ్రిలోనే ఉండటం లాంటి పరిణామాలతో? పార్టీకి అంతా తానై.. కేడర్‌లో భరోసా నింపే ప్రయత్నం చేస్తున్నారట బాలయ్య. ఇన్నేళ్ళలో తొలిసారి మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టారు. అది కూడా? సెంటర్ సీట్లో కూర్చుని మాట్లాడటం ఆసక్తి రేపుతోంది. ఎన్టీయార్ వారసుడిగా ఆయనకా ప్రివిలేజ్ ఉంటుందని అంటున్నాయి పార్టీ వర్గాలు. మరోవైపు లోకేష్‌ని కూడా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జోరుగా జరుగుతున్న సమయంలో.. బాలయ్య లీడ్ తీసుకునే అవకాశం ఉందంటున్నారు. బాలకృష్ణ చేసిన తాజా కామెంట్స్ కూడా ఇందుకు బలాన్నిస్తున్నాయి. పరామర్శ యాత్రను ప్రకటించడంతోపాటు అండగా నేను ఉంటానని కేడర్‌కు డైరెక్ట్‌గా సందేశం ఇచ్చారు. ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. దీంతో ఒకవేళ చంద్రబాబు, లోకేష్ అందుబాటులో లేకుంటే? ఇక టీడీపీ వ్యవహారాలను తానే చూసుకుంటాను? డోంట్‌వర్రీ అని కార్యకర్తలకు నైతిక స్థైర్యాన్ని ఇచ్చినట్టయిందని అంటున్నారు పరిశీలకులు. అంటే? ఎట్నుంచి ఎటు చూసినా? టీడీపీలో ఇక బాలయ్య కీలకం కాబోతున్నారన్నది క్లియర్ అంటున్నాయి రాజకీయ వర్గాలు. తొలి నుంచి పార్టీ తరపున ప్రచారం చేస్తున్నా?. 2009, 2014, 2019 ఎన్నికల్లో మాత్రం ఫుల్‌టైం, సీరియస్‌గా కేంపెయిన్ చేశారు బాలయ్య. అలాగే? 2014, 2019లో హిందూపురం నుంచి పోటీ చేసి గెలిచారు. అప్పుడెప్పుడూ పార్టీ పరంగా ఈ స్థాయిలో ఆయన జోక్యం లేదు. ఇప్పుడు చంద్రబాబు అరెస్ట్ తర్వాత టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే సీనియర్స్‌తో వరుస మీటింగ్స్, సమీక్షలతో పూర్తిస్థాయి పొలిటీషియన్‌గా బిజీ అయ్యారాయన. మొత్తంగా చూస్తే? పరిస్థితులు ఎట్నుంచి ఎటు మారినా సరే? బాబు, లోకేష్ అందుబాటులో ఉన్నా? లేకున్నా? పార్టీకి నేనున్నానని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని మాట్లాడుకుంటున్నారు టీడీపీ నాయకులు. వాళ్ళిద్దరి గైడెన్స్‌లోనే అంతా నడుస్తోందని చెప్పుకోవడం కొసమెరుపు.

# ఆవులకు సరోగసి...

**ఒంగోలు, సెప్టెంబర్ 15:**



ఒంగోలు జాతి ఆవుల పునరుజ్జీవం, సంరక్షణ కోసం చేసిన ప్రయోగం విజయవంతం అయ్యింది. ఆధునిక పరిజ్ఞానం ద్వారా ఒంగోలు జాతి ఆవులను పునరుజ్జీవం కోసం పశువైద్యులు ప్రయోగాత్మకంగా చేసిన ప్రక్రియ సక్సెస్‌ను అందుకుంది. బాపట్ల జిల్లా మార్టూరు మండలం బొల్లాపల్లిలో ఓపీయూ, ఐవీఎఫ్ ఈటీ టెక్నాలజీతో ఒంగోలు జాతి ఆవు గర్భంలో ప్రవేశపెట్టిన పిండం రూపుదాల్చగా.. మేలు జాతి ఒంగోలు కోడె దూడకు ఆవు జన్మనిచ్చింది.ప్రకాశం జిల్లా చదలవాడ పశుఉత్పత్తి క్షేత్రం పశు వైద్యులు డాక్టర్ సోమశేఖర్ భద్రపరిచిన ఒంగోలు జాతి ఆవు పిండాన్ని.. గతేడాది నవంబరు 21న బొల్లాపల్లిలో ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం గోశాలలోని ఆవులోకి ప్రవేశపెట్టారు. ఆ ఆవును కోలలపూడి పశువైద్యురాలు మాధవీలత ఎంపిక చేశారు. 9 నెలల 20 రోజులు తర్వాత ఈ ఆవుకు మేలు జాతి ఒంగోలు కోడె దూడ జన్మించింది. చదలవాడ పశుఉత్పత్తి క్షేత్రం నుంచి పశు వైద్యులు బొల్లాపల్లి గ్రామం వచ్చి దూడను పరిశీలించారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో.. రాబోయే రోజుల్లో ఒంగోలు జాతి ఆవుల పునరుజ్జీవం కోసం మరికొన్ని ఆవులలో కూడా పిండం ప్రవేశపెట్టి ఇలాగే ప్రయోగం చేయాలని భావిస్తున్నారు.దేశంలో తొలిసారిగా సరోగసి పద్ధతిలో తిరుపతిలోని ఎస్వీ గోశాలలో ఒంగోలు ఆవుకు సాహివాల్ దూడ జన్మించిన సంగతి తెలిసిందే. టీటీడీ, ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం సంయుక్తంగా దేశావాళీ గోజాతులను అభివృద్ధి చేయాలని ఆలోచన చేసింది. గతేడాది ఎంవోయు కుదుర్చుకుని మేలు రకమైన దేశవాళీ గో జాతిని అభివృద్ధి చేసే క్రమంలో ఎస్వీ గో సంరక్షణ శాలలోని మేలు జాతి ఆవుల నుండి అండం సేకరించి.. ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయంలోని ఐవిఎఫ్ ల్యాబ్ లో కృత్రిమంగా పిండాలను అభివృద్ధి చేశారు . వీటిని టీటీడీ గోశాలలోని ఆవులలో ప్రవేశపెట్టి దేశంలోనే తొలిసారిగా విజయం సాధించారు. ఒంగోలు ఆవుకు జన్మించిన సాహివాల్ దూడకు పద్మావతి అని నామకరణం చేశారు.తిరుమల శ్రీవారి ఆలయంలో ధూప దీప నైవేద్యాలకు, నిత్య కైంకర్యాలకు అవసరమయ్యే పాలు, పెరుగు, వెన్న, నెయ్యిని దేశవాళీ ఆవుపాల నుండి ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం ఇప్పటికే 200 దేశీయ గోవులను దాతలు సమకూర్చారు.. మరో 300 గోవులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఆవుల ఆరోగ్య పరంగా, అధిక పాల దిగుబడి దిశగా నాణ్యత కలిగిన దాణా తయారీ చేసుకోవడానికి ఇటీవలే గోశాలలో ఫీడ్ మిక్సింగ్ ప్లాంట్ ప్రారంభించారు. గోశాలలో రోజుకు సుమారు 3 వేల నుండి 4 వేల లీటర్ల ఆవు పాలను ఉత్పత్తి చేయనున్నారను. రోజుకు 60 కేజీల స్వచ్ఛమైన నెయ్యిని సాంప్రదాయ పద్ధతిలో తయారు చేసి స్వామి వారి నిత్య కైంకర్యం, నైవేద్యాలకు వాడేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా రైతులకు టీటీడీ ఉచితంగా గోవులను అందిస్తోంది. రానున్న ఐదేళ్లలో 324 మేలు రకమైన సాహివాల్ గోజాతి దూడలను ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా పిండ మార్పిడి చేయబడిన ఆవులలో ఇప్పటి వరకు 11 గోవులు గర్భం దాల్చాయి. రానున్న రోజుల్లో ఇంకొన్ని సాహివాల్ దూడలు జన్మించనున్నాయి. లింగ నిర్ధారిత వీర్యాన్ని ఎస్వీ గోశాలలో ఉన్న సాహివాల్, గిర్ గోవులలో కృత్రిమ గర్భధారణ ద్వారా ప్రవేశపెట్టనున్నారు. దీనివల్ల సరోగసి చెందే ఆవు లక్షణాలు దూడకు రావంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మేలు రకమైన దేశీయ జాతి గోవులను రైతులకు సబ్సిడీపై అందించవచ్చని భావిస్తున్నారు.

# ఏకాంతంగా రోజుకు 16 గంటలు

**రాజమండ్రి, సెప్టెంబర్ 15:**



అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లి ఐదు రోజులు గడిచిపోయాయి. అరెస్ట్ జరిగిన గంటల వ్యవధిలో బయట పడిపోతారని భావించిన వారి నమ్మకాలు క్రమంగా సడలిపోతున్నాయి. సుదీర్ఘ రాజకీయ జీవితంలో చంద్రబాబు జోలికి వెళ్లడానికి ఏ వ్యవస్థలు సందేహించాయో ఆ పరిస్థితి ఇప్పుడు కనిపించడం లేదు.ఎన్ని ఆరోపణలు, విచారణలు జరిగినా వాటి నుంచి సురక్షితంగా బయటకొచ్చేసిన చంద్రబాబు 73ఏళ్ల వయసులో స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆదేశాలతో బాబును రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఆదివారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో చంద్రబాబు జైల్లోకి వెళ్లారు.చంద్రబాబు జైలుకెళ్లిన వెంటనే హైకోర్టును ఆశ్రయించి బయటకు వచ్చేస్తారని అంతా భావించారు. ఆ పార్టీ నాయకులు, క్యాడర్ బాబును ఏ కోర్టులు నిందితుడిగా నిరూపించలేవనే ధీమాతో ఉన్నాయి. రోజులు గడిచిపోతున్నా పరిస్థితిలో మార్పు రాకపోవడం వారిని ఆందోళనకు గురి చేస్తోంది. చంద్రబా?బు పరిస్థితిపై పార్టీ శ్రేణుల్లో నెలకొన్న ఆందోళన ఓ ఎత్తైతే జైల్లో మరో రకమైన పరిస్థితి ఉంది.దాదాపు 48గంటల పాటు సాగిన సిట్ విచారణ, కోర్టులో వాదనల తర్వాత చంద్రబాబును జైలుకు తరలించారు. రాజమండ్రి సెంట్రల్ జైల్లో దాదాపు 200మంది ఉండే స్నేహ బ్లాక్‌ను పూర్తిగా చంద్రబాబు కోసం కేటాయించారు. చంద్రబాబుకు ప్రస్తుతం ఏకాంత వాసాన్ని అనుభవిస్తున్నారు. ఆయనకు నిబంధనల ప్రకారమే సేవలు అందుతున్నాయి. బాబు కోసం ప్రత్యేక బసను ఏర్పాటు చేసినా అందులో సదుపాయాలు అంతంత మాత్రంగానే ఉన్నాయని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. 73ఏళ్ల వయసులో కూడా పూర్తి ఫిట్నెస్‌తో ఉండటానికి ఆయన తీసుకునే డైట్ కారణం. వ్యక్తిగత సహాయకులు ఆయన వెన్నంటి ఉంటూ కావాల్సిన ఆహారాన్ని ఎప్పటికప్పుడు అందించేవారు. జైల్లో అలాంటి పరిస్థితి లేదు. నిర్ణీత సమయాల్లో మాత్రమే ఆయనకు వైద్య పరీక్షల తర్వాత ఆహారాన్ని అందిస్తున్నారు. చంద్రబాబుకు ఇచ్చే డైట్‌ను బయట తయారు చేసి జైల్లోకి తీసుకువెళుతున్నా వాటిని క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాతే బాబు తినడానికి అనుమతిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన డైట్ అందుకునే వేళల్లో కూడా మార్పు వచ్చినట్లు తెలుస్తోంది. సాధారణంగా చంద్రబాబు డైలీ షెడ్యూల్ తెల్లవారుజాము నుంచి ప్రారంభం అవుతుంది. కొన్నేళ్లుగా వారాంతాల్లో మాత్రమే విశ్రాంతి కోసం రోజువారి షెడ్యూల్‌లో మార్పులు చేసుకున్నారు. సాధారణ రోజుల్లో కనీసం 16 గంటలకు పైగా యాక్టివిటీ ఉంటుంది. పార్టీ నాయకులతో టెలీ కాన్ఫరెన్స్‌లు, సమీక్షలు, జిల్లా పర్యటనలు, బహిరంగ సభలు, ముఖ్యమైన సమావేశాలతో క్షణం తీరిక లేకుండా గడిపే వారు. జైల్లో ఇందుకు పూర్తి భిన్నమైన పరిస్థితిని చంద్రబాబు ఎదుర్కొంటున్నారు. ములాఖత్‌లో పరిమిత సమయంలో మాత్రమే కుటుంబ సభ్యులతో మాట్లాడే అవకాశం లభిస్తోంది. భోజనం అందించే సమయాన్ని మినహాయిస్తే మిగిలిన టైమ్ మొత్తం ఆయన ఏకాంత శిక్షను అనుభవిస్తున్నారు. కనీసం మాట్లాడే వారు కూడా కనుచూపు మేరలో ఎవరు కనిపించడం లేదు. చంద్రబాబును ఖైదు చేసిన గదిలో పనులు చేయడానికి వచ్చే వారిని కూడా ఎక్కువ సేపు అనుమతించరు. జైలు గది వెలుపల ఉండే ఇద్దరు గార్డులు తప్ప బాబు పిలిస్తే పలకడానికి మరో మనిషి కూడా లేని పరిస్థితి ఉంది.రోజులో కనీసం 16-18 గంటలు చంద్రబాబు ఏకాంతంగానే గడపాల్సి వస్తోందని చెబుతున్నారు. విశ్రాంతి తీసుకునే సమయం మినహా మెలకువ ఉండే సమయంలో ఏమి పాలుపోని పరిస్థితి జైల్లో బాబుకు ఎదురవుతోంది. చంద్రబాబును జైలు నుంచి బయటకు రాకుండా మరిన్ని కేసులు పెట్టే యోచనలో ప్రభుత్వం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఏకాంత కరాగారమే చంద్రబాబుకు అసలైన శిక్షగా మారుతుంది. ఆయన ఉన్న బ్యారక్‌లో మినహా బయట ప్రపంచాన్ని చూసే అవకాశం కూడా లేదు. భద్రతా కారణాలతో చంద్రబాబును ఓపెన్ జైల్లోకి అనుమతించే పరిస్థితులు లేవు. జీవితంలో అత్యంతం కఠినమైన రోజుల్ని చంద్రబాబును ఎదుర్కోవాల్సి వస్తోంది.

# కుప్పం వైసీపీలో వర్గపోరు

**తిరుపతి, సెప్టెంబర్ 15:**

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గంమైన కుప్పం నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సీపీకి సందుకో వర్గం తయారైంది. ఒకరితో ఒకరికి పడదు. చివరికి ఈ వర్గాలు ఎలా తయారయ్యాయంటే..నియోజకవర్గ బాధ్యత తీసుకున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీద దాడి చేయడానికి కూడా వెనుకాడలేదు. చంద్రబాబును ఓడించే లక్ష్యంతో మంత్రి పెద్దిరెడ్డిడ రామచంద్రారెడ్డి నేర స్వభావం ఉన్న వారిని పెంచి పోషిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. కబ్జాలు, దందాలకు పాల్పడేవారిని పార్టీ నేతలుగా ప్రోత్సహిస్తూం డటంతో వారు పోటా పోటీగా నేరాలు చేస్తున్నారు. ఇటీవల ఓ ఆస్పత్రిలో వైసీపీలోని రెండు వర్గాలు.. కొట్టుకున్న వైనం చూసి రాష్ట్రం మొత్తానికి గుగుర్పొడిచింది. వాళ్లంతా పెద్ది అనుచరులుగా రోజూ కుప్పం మీద పడి ప్రజల్ని భయపెడుతూనే ఉంటారు. ఇక ఇతర డివిజన్ స్థాయి నేతలు అయితే.. సొంత పార్టీ కార్యకర్తలనూ వదలడం లేదు. ప్రభుత్వ భూమి ఎక్కడ కనిపించినా కబ్జా చేయడమే ధ్యేయడంగా పెట్టుకున్నారు. ఇటీవల కబ్జాల వ్యవహారంలో మంత్రి పెద్దిరెడ్డికి కూడ ?షాక్ తగిలింది. శాంతిపురం మండలం పరిధిలోని మోరసనపల్లె వద్ద వారపు సంత జరిగే రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని వైసీపి మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి కబ్జా చేశారు. అదే భూమిపై కన్నేసిన ఇతర వర్గం నియోజకవర్గం ఇంచార్జ్, ఎమ్మెల్సీ భరత్ దృష్టికి తీసుకెళ్లారు. కానీ కబ్జా చేసిన వ్యక్తికి అండగా ఉన్నారు. దీంతో మరో వర్గం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గుడిపల్లె మండలంలో ఓ ఆలయం కుంభాభిషేకంకు వచ్చినప్పుడు అడ్డం పడ్డారు. పరిస్థితి విషమించడంతో వైసీపీ నేతలపైనే పోలీసులు దౌర్జనం చేసి పంపేశారు. సర్పంచ్ భార్యపై దురుసుగా ప్రవర్తించడంతో కుప్పం అంతా గగ్గోలు రేగింది. ఇలాంటి గొడవలు ప్రతీ రోజూ జరుగుతున్నాయి. ఒక్కో గ్రామం వైసీపీలో మూడు , నాలుగు వర్గాలుంటున్నాయి. వీరిలో అత్యధికులు కేసులు ఉన్న వాళ్లు నేరసత్వం ఉన్న వారు కావడంతో.. ప్రజలు కూడా వారిని చూసి భయపడుతున్నారు. ఇటీవల మూకుమ్మడి రాజీనామాలు పెరిగిపోయాయి. ఎమ్మెల్సీ భరత్ ను ముందు పెట్టారు కానీ.. పూర్తిగా మంత్రి పెద్దిరెడ్డి కనుసన్నల్లోనే వ్యవహారాలు జరుగుతూంటాయి. కనీసం ఓ చిన్న స్థాయి పార్టీ పదవిని కూడా భరత్ నిర్ణయించలేరు. నియోజకవర్గంలో జరుగుతున్న మైనింగ్ దందా మొత్తం పెద్దిరెడ్డి అనుచరుల కనుసన్నల్లోనే జరుగుతోందన్న ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయి. వైసీపీ నేతల అరాచకత్వంతో ప్రజలు విసిగిపోతున్న సూచనలు కనిపిస్తున్నాయి.

# రెండు రోడ్డు ప్రమాదాలలో ఆరుగురు మృతి

**విజయవాడ**



రాష్ట్రంలో శుక్రవారం ఉదయం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. ఏలూరు కలపర్రు నేషనల్ హైవే వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో ప్రైవేటు బస్సు డ్రైవర్ మృతి చెందాడు. హైదరాబాదు నుండి కాకినాడ వెళ్తున్న కావేరీ ట్రావెల్స్ బస్సు లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. బస్సు డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోవడంతో ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది, బస్సు డ్రైవర్ ను క్యాబిన్ నుండి బయటకు తీసి ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. బస్సులోని ఇరవై 0మంది ప్రయాణికులకు గాయాలు అయ్యాయి.

మరో రోడ్డు ప్రమాదం చిత్తూరు జిల్లా, పీలేరు నియోజకవర్గం కేవి పల్లి మండలం, మఠంపల్లి క్రాస్ వద్ద జరిగింది. తుఫాన్ వాహనంను లారీ డికొని తుఫాన్ వాహనంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఐదుగురు మృతి చెందారు. ఆరుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. మృతులు బలగాం జిల్లా అతని తాలూకా బండి చేరి గ్రామాను వాసులుగా గుర్తించారు. శ్రీశైల దర్శనం అనంతరం తిరుమల దర్శనానికి వెళ్లి తిరుమల దర్శనం జరగకపోవడంతో తిరిగి వెళు తున్న క్రమంలో ఘటన చోటుచేసుకుంది. తీవ్రగాయలైన వారిని మెరుగైన వైద్యం కోసం ఆరుగురిని తిరుపతి రుయా హాస్పిటల్కి తరలించినట్లు పోలీసులు తెలిపారు

# ఆర్టీసీ బిల్లుకు గవర్నర్ ఆమోదం వెనుక...

**హైదరాబాద్, సెప్టెంబర్ 15:**

ఆర్టీసీ ఉద్యోగుల నెల రోజుల ఉత్కంఠకు తెర పడింది. తెలంగాణ అసెంబ్లీ ఆమోదించిన ఆర్టీసీ విలీనం బిల్లుకు ఎట్టకేలకు గవర్నర్ తమిళిసై ఆమోద ముద్ర వేసింది. న్యాయశాఖ పరిశీలన తర్వాత బిల్లులోని అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అనంతరం బిల్లును ఆమోదిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనానికి సంబంధించి ఇటీవల అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ మేరకు ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలతో ఇటీవల గవర్నర్ రెండు రోజుల క్రితం సమావేశమయ్యారు. కార్మికుల సమస్యలు, విలీన ప్రక్రియకు సంబంధించి పలు సూచనలను గవర్నర్‌కు చేసినట్లు వారు తెలిపారు. బిల్లుపై తగిన సూచనలు తీసుకుని రెండ్రోజుల్లో ఆమోదం తెలుపనున్నట్లు గవర్నర్ చెప్పారని ఆర్టీసీ జేఏసీ నేతలు సమావేశం అనంతరం వెల్లడించారు. సరిగ్గా వారికి హామీ ఇచ్చిన విధంగానే రెండ్రోజులకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు.ఆర్టీసీ జేఏసీ చైర్మన్ అశ్వత్థామరెడ్డి, కన్వీనర్ హనుమంతు, ముదిరాజ్, నరేందర్, ఇతర నేతలు రాజ్ భవన్‌లో గవర్నర్ తమిళిసైని మంగళవారం కలిశారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన 33 సమస్యలతో గవర్నర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం అశ్వత్థామరెడ్డి మీడియాతో మాట్లాడారు. కార్మికులకు 2 పీఆర్సీలు, 2012 పీఆర్సీ బకాయిలు, డీఏ బకాయిలు రూ.750 కోట్లు, సీసీఎస్ కు రూ.1,050 కోట్లు, పీఎఫ్ ట్రస్ట్ కు రూ. 1,235 కోట్లు, ఎస్బీటీ రూ.140 కోట్లు, ఎస్ఆర్బీఎస్ రూ.500 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. వీటిపై విలీనానికి ముందే ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రిటైర్ అయిన, వీఆర్ఎస్ తీసుకున్న ఉద్యోగులకూ పీఆర్సీలు వర్తింప చేయాలన్నారు. కారుణ్య నియామకాల కోసం వెయిట్ చేస్తున్న 970 మందిని ఉద్యోగాల్లోకి తీసుకోవాలని కోరారు. ఇంతకుముందు కారుణ్య నియామకాల కింద 160 మందిని తీసుకుని కాంట్రాక్ట్ పద్ధతిన నియమించారని, వారిని వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ఈ సమస్యలన్నింటిపై గవర్నర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. రెండేళ్లుగా ప్రగతిభవన్, రాజ్‌భవన్ మధ్య దూరం పెరిగింది. ప్రొటోకాల్ విషయంతోపాటు అనేక అంశాల్లో కేసీఆర్ సర్కార్ గవర్నర్‌తో విభేదించింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గవర్నర్‌పై ఆరోపణలు కూడా చేశారు. గవర్నర్ కూడా కేంద్రానికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను తప్పు పట్టారు. లోపాలను ఎత్తి చూపారు. ఇదిలా ఉండగా ఒక్కసారిగా అటు సీఎం కేసీఆర్, ఇటు గవర్నర్‌లో ఒక్కసారిగా మార్పు వచ్చింది. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డికి మంత్రిపదవి ఇవ్వడంతో ఆయన ప్రమాణ స్వీకారం కోసం కేసీఆర్ రాజ్‌భవన్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా గవర్నర్‌తో అరగంటపాటు చర్చలు జరిపారు. ఈ చర్చలతో ప్రగతిభవన్ రాజ్‌భవన్ మధ్య గ్యాప్ తగ్గిపోయింది.

# భయపెడుతున్న నిఫా వైరస్...

**తిరువనంతపురం, సెప్టెంబర్ 15:**

కేరళలోని పలు ప్రాంతాల్లో నిఫా వైరస్ కలకలం రేపుతోంది. ఇప్పటికే నలుగురు మరణించగా.. తాజాగా కోజికోడ్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మరో వ్యక్తి నిఫా వైరస్‌తో చనిపోయాడు. దీంతో నిఫా వైరస్ నివారణ కోసం స్థానిక విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. కావాలంటే ఈ రెండు రోజుల్లో ఆన్‌లైన్ క్లాసెస్ ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. కానీ యూనివర్సిటీ పరీక్షల షెడ్యూల్‌లో ఎలాంటి మార్పు ఉండబోదని ఆమె తెలిపారు.అయితే ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 706 మంది వైరస్ కాంటాక్ట్ లిస్టులో ఉండగా.. వీరిలో 153 మంది హెల్త్ వర్కర్లే ఉండడం విశేషం. అలాగే వీరిలో 77 మంది హైరిస్క్‌లో ఉండగా.. వారి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని కేరళ ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ తెలిపారు. వైరస్ కేసుల నేపథ్యంలో అటవీ ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని జార్జ్ సూచించారు. ఇంకా తేలికపాటి లక్షణాలతో ఉన్న మరో 13 మందిని ఇప్పుడు ఆసుపత్రిలో పర్యవేక్షిస్తున్నారని, వైరస్ సోకిన వారిలో 9 ఏళ్ల చిన్నారి మాత్రమే ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉందని ప్రభుత్వం తెలిపింది.

# మళ్లీ తెరపైకి గులాబీ సెంటిమెంట్

**హైదరాబాద్, సెప్టెంబర్ 15:**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల యుద్ధం మొదలుకాబోతుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలు... వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తున్నాయి. పోటీలో నిలిచి గెలిచే వారి జాబితాను కూడా రెడీ చేసుకునే పనిలో పడ్డాయి. కీలకమైన స్థానాల విషయంపై కూడా మేథోమథనం చేస్తున్నాయి. ప్రత్యర్థిని ఢీకొట్టే దిశగా అడుగులు వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఏకంగా 115 మంది అభ్యర్థులను ప్రకటించి ఎన్నికల సమరంలోకి దిగింది. నియోజకవర్గాల్లో ప్రచారం కూడా మొదలుపెట్టేసింది. ప్రతిరోజూ గ్రౌండ్ లోని పరిస్థితులను అంచనా వేసి? నేతలకు ఫీడ్ బ్యాక్ ఇస్తూ దిశానిర్దేశం చేస్తున్నట్లు తెలుస్తోంది. అసంతృప్తులను కూడా లైన్ లోకి తీసుకువచ్చే పనిలో పడింది. మరోవైపు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్?ఈసారి ఎలాగైనా తెలంగాణలో పాగా వేయాలని చూస్తోంది. అందుకు తగ్గట్టే కార్యాచరణను సిద్ధం చేయటంతో పాటు? ఆపరేషన్ ఆకర్ష్ తో నేతలను చేర్చుకుంటూ వేగం పెంచుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో? అధికార బీఆర్ఎస్ మరోసారి సెంటిమెంట్ అస్త్రాన్ని కూడా సంధించేందుకు రెడీ అవుతున్నట్లు కనిపిస్తోంది. ప్రధానంగా కాంగ్రెస్ ను ఇరుకున పెట్టేలా అస్త్రాలను సిద్ధం చేస్తున్నట్లు తాజా పరిస్థితులను బట్టి అర్థమవుతోంది. ఉద్యమం తర్వాత టీఆర్ఎస్? అంటే తెలంగాణ, తెలంగాణ అంటే టీఆర్ఎస్ అన్న పరిస్థితి ఉన్న సంగతి తెలిసిందే. సెంటిమెంట్ నినాదంతో సక్సెస్ అయిన పార్టీల్లో టీఆర్ఎస్ ఒకటి అని చెప్పొచ్చు. తెలంగాణ సాధనలో అగ్రభాగన ఉన్న టీఆర్ఎస్? రాష్ట్ర ఏర్పాటు తర్వాత రెండు సార్లు అధికారంలోకి వచ్చింది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత? అనూహ్యంగా రూట్ ను మార్చేసింది. ఏకంగా టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్ గా మార్చేశారు అధినేత కేసీఆర్. తెలంగాణ పేరుతోనే రాజకీయం చేసే ప్రాంతీయ పార్టీ? తెలంగాణ అనే పదమే లేకుండా పార్టీ పేరును మార్చటం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. అయితే పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చినప్పటికీ? తెలంగాణపై తమకే పేటెంట్ ఉందన్నట్లు అడుగులు వేస్తోంది బీఆర్ఎస్. సమయం, సందర్భాన్ని బట్టి? నాటి ఉద్యమ ఘట్టాలను గుర్తు చేస్తూ? ప్రత్యర్థులను ఇరుకునపెట్టే ప్రయత్నం చేస్తోంది. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ సెంటిమెంట్ తో పెద్దగా పని ఉండదని అంతా భావించినప్పటికీ? 2014, 2018 ఎన్నికల్లో సెంటిమెంట్ అస్త్రాన్ని ఫర్ ఫెక్ట్ గా వాడేసేంది గులాబీ పార్టీ. ముఖ్యంగా 2018 ఎన్నికల వేళ? టీడీపీ – కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవటం కేసీఆర్ కు అత్యంత కలిసివచ్చిన అంశమని చెప్పొచ్చు. మహాకూటమి పేరుతో చంద్రబాబు మళ్లీ? తెలంగాణకు వస్తున్నారని, ప్రజలంతా గమనించాలంటూ ఓటర్లను ఆలోచనలో పడేశారు గులాబీ దళపతి. ఇలా ప్రతి సభలోనూ?. వీరి పొత్తును ప్రస్తావిస్తూ తనకు అనుకూలంగా మార్చేసుకున్నారు కేసీఆర్. దీంతో? కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవి చూడగా, గులాబీ పార్టీ 88 సీట్లు సాధించి తిరుగులేని శక్తిగా మారిపోయింది.ఇదిలా ఉంటే మరోకొద్దిరోజుల్లో తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గతంలో చంద్రబాబుతో పొత్తు అంశం బెడిసికొట్టడంతో బోల్తా పడిపోయింది కాంగ్రెస్. ఈసారి మాత్రం పక్కాగా ప్లాన్ గా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. కట్ చేస్తే?తెలంగాణలో పార్టీని స్థాపించిన వైఎస్ షర్మిల? కాంగ్రెస్ లోకి ఎంట్రీ ఇస్తారనే చర్చ గట్టిగా జరుగుతోంది. ఇదే విషయాన్ని షర్మిల కూడా ధ్రువీకరించారు. ఇటీవలే ఢిల్లీలో సోనియా గాంధీతో భేటీ తర్వాత మీడియాతో మాట్లాడిన ఆమె? తెలంగాణలో కేసీఆర్ ను పడగొట్టడమే తమ లక్ష్యమని ప్రకటించారు. రేపోమాపో ఆమె పార్టీ? కాంగ్రెస్ లో విలీనమయ్యే అవకాశం కనిపిస్తోంది. విలీనం జరగటంతో పాటు షర్మిల గతంలో ప్రకటించిన మాదిరిగా పాలేరులో పోటీ చేస్తే? కాంగ్రెస్ గుర్తుపైనే బరిలో ఉండాల్సి వస్తుంది. అలా కాకుండా రాజ్యసభకు పంపినా? అదే గుర్తుపై వెళ్తోంది. దాదాపు ఆమె తెలంగాణ వేదికగానే రాజకీయాలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నట్లు కనిపిస్తోంది. ఇక ఇటీవల కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తాను నాలుగు దశాబ్ధాల నుంచి తెలంగాణలోనే రాజకీయాలు చేస్తున్నానని.. ఏపీ పాలిటిక్స్ లో చొరవ చూపలేదని అన్నారు. తన భార్య, పిల్లలు అందరూ తెలంగాణలోనే ఉంటున్నారని అన్నారు. తాను ఇక్కడి మట్టిలోనే కలిసిపోతానని వ్యాఖ్యానించారు. తనను తెలంగాణ వ్యక్తి లాగా గుర్తించాలని తెలంగాణ కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ వ్యాఖ్యలు కూడా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. సరిగ్గా ఈ ఇద్దరు నేతలను టార్గెట్ చేసే పనిలో పడింది బీఆర్ఎస్. వీరిద్దరిని ప్రస్తావిస్తూ? అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణ కాంగ్రెస్ ను ఇరకాటంలోకి నెట్టాలని చూస్తోంది.

# గేమ్ ఛేంజర్ కానున్న ఆసియా కారిడార్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15:**

జీ20 సమావేశాల చరిత్రలోనే ఇన్ని నిర్దిష్ట ఫలితాలు సాధించిన సమావేశం మరొకటి లేదు. అద్భుత రికార్డ్ ఇదీ. దీన్ని విజయవంతం చేసిన ఘనత మాత్రం ఖచ్చితంగా ప్రధాని మోడీదే అనడంలో ఎలాంటి సందేహం లేదు. శశిథరూర్ కూడా జీ20 సమావేశాలను దెప్పిపొడిచాడు. షో టప్ అన్నాడు. ఇంత పకడ్బందీగా నిర్వహించినందుకు మోడీని అందరూ పొగుడుతుంటే కాంగ్రెస్ మాత్రం జీర్ణించుకోవడం లేదు. వీరిని ఏమనాలి.. నిజంగా ఈ సమావేశాల ఫలితాలు భారత్ పై ప్రపంచం ఉంచిన భరోసాగా చెప్పొచ్చు.ప్రపంచంలో రెండు కూటములు రెండు విధాలుగా ఉన్నాయి. రెండో చైనా, రష్యా డామినేటెడ్ కూటమి. జీ7 ప్రాశ్చాత్య కూటమి. క్వాడ్ కాకుండా బ్రిక్స్, చైనా సపరేట్ కూటములు షాంఘై లాంటివి పెట్టుకున్నారు. చైనా కూటముల్లోనూ భారత్ ఉంది. రెండూ కూటములకు సభ్యురాలిగా ఉన్న దేశం భారత్. అదే మనకు ఉపయోగపడింది. న్యూఢిల్లీ లీడర్ షిప్ సమ్మిట్ డిక్లరేషన్ జరిగింది. ఈసారి కష్టం డిక్లరేషన్ జరగడం సాధ్యం కాదు అనుకున్నారు. పోయిన సారి బాలిలో రష్యా వ్యతిరేకించింది. కానీ మోడీ మాత్రం దీన్ని సక్సెస్ చేసి నిరూపించారు. ఈసారి ఎలాంటి అభ్యంతరాలు లేకుండా 83 పేజీల తీర్మానాన్ని 20 దేశాలు ఏకగ్రీవంగా ఆమోదించడం విశేషం.భారత్, పశ్చిమాసియా, యూరప్ మధ్య ఆర్థిక ఏకీకరణకు ఈ కారిడార్ నిర్మిస్తున్నట్టు తెలుస్తోంది. మానవ నాగరికత అభివృద్ధికి మౌలిక సదుపాయాలే బలమైన పునాదులు. సరిగ్గా వీటినే తమకు అనుకూలంగా మార్చుకోవాలని జిబి20 లోని ప్రభావవంత దేశాలు భావిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఈ కారిడార్ నిర్మాణానికి ముందుకు వచ్చాయి. వాస్తవానికి మౌలిక వసతులు మెరుగుపడితేనే సుస్థిర అభివృద్ధి అనేది సాధ్యమవుతుంది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రపంచంలోని పలు పరిణామాలు ఇదే విషయాన్ని వెల్లడించాయి. అందుకే సభలు ప్రారంభమైన మొదటి రోజే కారిడార్ విషయం చర్చకు వచ్చింది. అయితే చాలామంది ఇది చర్చల దశలోనే ముగిసిపోతుంది అనుకున్నారు. అయితే పలు దేశాలు దీనిపై ముందుకే అడుగులు వేయడంతో అతి త్వరలో నిర్మాణం జరుగుతుందని సంకేతాలు కనిపిస్తున్నాయి. దీని ఆధారంగానే ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థలు పురుడు పోసుకుంటాయని భారత్, గల్ఫ్, యూరప్ భావిస్తున్నాయి.

# డ్రగ్స్ కేసులో పోలీసుల విచారణ

**హైదరాబాద్, సెప్టెంబర్ 15 :**

మాదాపూర్ డ్రగ్స్ కేసులో పోలీసుల విచారణ ముమ్మరంగా సాగుతోంది. సినీ ఫైనాన్షియర్ వెంకట్ డ్రగ్స్ కేసులో పోలీసులు మరికొందరిని అరెస్టు చేశారు. తాజాగా ఎనిమిది మంది నిందితులను నార్కోటిక్ విభాగం పోలీసు అధికారులు అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు నైజీరియన్లతో పాటు మాదక ద్రవ్యాలు వాడుతున్న మరో ఐదుగురిని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. తాజాగా అరెస్టు అయిన 8 మందిలో ఓ సినీ నిర్మాత కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తాజాగా అదుపులోకి తీసుకున్న వారిలో పలువురు కీలక వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఇప్పటి వరకు ఈ కేసులో 18 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో ఐదుగురు మాదక ద్రవ్యాలు వాడే వారు ఉన్నట్లు తెలుస్తోంది. వీరి నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ, 8 గ్రాముల కొకైన్, 24 ఎక్టసీ పిల్స్ ను పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ మీడియాకు వెల్లడించనున్నారు. గత నెల 31వ తేదీన నార్కోటిక్ విభాగం పోలీసులు గుడిమల్కాపూర్, మాదాపూర్ లో దాడి చేసి ముగ్గురిని అరెస్టు చేశారు. మాదాపూర్ డ్రగ్స్ పార్టీని భగ్నం చేసి సినీ నిర్మాత వెంకట్‌తో పాటు మరో ఐదుగురు బాలాజీ, కె.వెంకటేశ్వర రెడ్డి, డి.మురళి,మధుబాల, మేహక్ అనే యువకుల్ని అదుపులోకి తీసుకున్నారు. బాలాజీ పై గతంలోనూ కేసులు ఉన్నట్లు గుర్తించారు. డమరుకం, పూల రంగుడు, లైఫ్లీ, ఆటో నగర్ సూర్య సినిమాకు ఫైనాన్సియర్ గా వెంకట్ పని చేసినట్లు గుర్తించారు. సినిమా ఫైనాన్సర్ వెంకట్ ఆధ్వర్యంలో డ్రగ్స్ పార్టీ నిర్వహణ జరుగుతుందని గుర్తించి రెయిడ్ చేశారు. వెంకట్ కదిలికలపై గత మూడు నెలలుగా నార్కోటిక్ బ్యూరో నిఘా పెట్టారు. వెంకట్ కు డ్రగ్స్ మాఫియా పై సంబంధాలు పై ఆరా తీస్తున్నారు.సినీ ఫైనాన్షియర్ వెంకట్ రత్నారెడ్డిపై తెలుగు రాష్ట్రాల్లో కలిపి 25 కు పైగా కేసులు నమోదైనట్లుగా గుర్తించారు. గతంలో ఐఆర్ఎస్ అధికారినంటూ వెంకట్ మోసాలు చేశారు. నిర్మాతలు సి. కల్యాణ్, రమేష్‌ల నుంచి ఐఆర్ఎస్ అధికారినంటూ డబ్బులు వసూలు చేసినట్లుగా గుర్తించారు. నిర్మాతల నుంచి రూ.30 లక్షలకుపైగా కొట్టేసిన వెంకటరత్నారెడ్డి.. పెళ్లి పేరుతోనూ యువతుల్ని మోసం చేసినట్లుగా గుర్తించారు. సినిమాలో అవకాశాల పేరిట అమ్మాయిలకు వల వేస్తూ.. ఇతర రాష్ట్రాల నుంచి అమ్మాయిలను రప్పించి వ్యభిచారం చేస్తున్నట్లుగా గుర్తించారు.పెళ్లి పేరుతో ఎన్ఆర్ఐ నంటూ విదేశీ యువతలను మోసం చేసిన వెంకట్ రత్నారెడ్డి.. తన అక్రమాలకు ఏపీకి చెందిన ఓ ఎంపీ పేరును ఉపయోగించుకుంటున్నారు. ఇప్పటికే సినిమా ఫైనాన్షియర్ వెంకట్, బాలాజీ కి డ్రగ్స్ మాఫియా తో లింకులు ఉన్నాయని పోలీసు విచారణలో బయటపడింది. తాజాగా ఈ కేసులో నార్కోటిక్స్ బ్యూరో విచారణ కొనసాగుతోంది. సినీ ఫైనాన్సర్ వెంకట్ రత్నా రెడ్డి వాట్సాప్ లో కీలక విషయాలు బట్టబయలయ్యాయి. బాలాజీ, వెంకట్ రత్నారెడ్డి కలిసి డ్రగ్స్ పార్టీలు చేసినట్లు గుర్తించారు. 18 మందికి డ్రగ్స్ ను అమ్మకాలు చేసినట్లు విచారణలో వెల్లడించారు బాలాజీ, వెంకట్. ఆ 18 మంది ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

**పరారీలో నవదీప్**

టాలీవుడ్ డ్రగ్స్ కేసు మరోసారి కలకలం సృష్టిస్తుంది. గత కొన్ని నెలలుగా ఈ డ్రగ్స్ కేసులో సంచలన నిజాలు బయటపడుతూనే ఉన్నాయి. ఆ మధ్య నిర్మాత కేపీ చౌదరిని అరెస్ట్ చేయడంతో మొరసారి టాలీవుడ్ ఉలిక్కిపడింది. ఎంతోమంది స్టార్లు ఈ డ్రగ్స్ కేసులో ఇన్వాల్వ్ అయిన విషయం తెల్సిందే. ఇక తాజాగా నేడు మరో సినీ నిర్మాత డ్రగ్స్ కేసులో అడ్డంగా బుక్కయ్యాడు. సుశాంత్ రెడ్డి అనే నిర్మాతని నార్కోటిక్స్ అధికారులు డ్రగ్స్ కేసులో అదుపులోకి తీసుకున్నారు. గుడి మల్కాపురం పోలీసులతో కలసి ఆపరేషన్ నిర్వహించిన నార్కోటిక్స్ అధికారులు పక్కాగా వలపన్ని ముగ్గురు నైజీరియన్లతో పాటు సుశాంత్ రెడ్డిని కూడా అరెస్ట్ చేశారు. నైజీరియన్ల సహాయంతో సుశాంత్ రెడ్డి డ్రగ్స్ దందా సాగిస్తూ పలువురికి విక్రయిస్తున్నారట. ఇక ఈ డ్రగ్స్ కేసుపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ప్రెస్ మీట్ పెట్టి.. నిందితుల గురించి మీడియాకు తెలిపారు.“టాలీవుడ్ లో డ్రగ్స్ కేసులో ఉన్నా వాళ్లు బయటకు వస్తున్నారు. తాజాగా మదాపూర్లో నార్కోటిక్ విభాగం డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నాము.. అందులో ఐదుగురిని అరెస్టు చేసి వారివద్ద ఉన్న సెలఫోన్లు సీజ్ చేసాం. ఈ కేసులో మొత్తం డ్రగ్స్ బెంగుళూరు నుండి వచ్చిందనితెలిసింది ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసుకోని డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు.. నైజీరియన్లు వీసా గడవు ముగిసిన దేశంలో ఉన్నారు.. డ్రగ్స్ కోనుగోలు చేస్తున్న వారిలో వరంగల్ చెందిన వ్యక్తి ఉన్నారని సమాచారం.. సోషల్ మీడియా ద్వారా డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నారు. మాజీ ఎంపీ కూమారుడు దేవరకొండ సురేష్ రావు అరెస్ట్ చేశాం.. హీరో నవదీప్ కూడా డ్రగ్స్ వాడుతున్నట్లు గుర్తించాం.. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. త్వరలోనే వారిని పట్టుకుంటాం” అని ఆయన తెలిపారు.

# సీఎం పర్యటనపై ముందస్తు ఏర్పాట్లు

**కాకినాడ**

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 16 శనివారం నిడదవోలు పట్టణంలో నిర్వహించే వై ఎస్ ఆర్ కాపునేస్తం రాష్ట స్థాయి కార్య క్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో అధికారులకు వారికి కేటాయించిన విధులు సమర్ధవంతంగా నిర్వహిం2చి విజయవంతం చెయ్యాలని జిల్లా ఇంచార్జి మంత్రి సమాచార పౌరసం బంధాలు సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర హోం మంత్రి డా. తానేటి వనితలు పేర్కొన్నా రు.కాకినాడ స్థానిక సెయింట్ అంబ్రోస్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన డైయాస్ వద్ద ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్లు పై జిల్లా ఇంచార్జి మంత్రి వేణుగోపాలకృష్ణ, హోం మంత్రి తానేటి వనిత,కలెక్టర్ మాధ వీలత,ఎస్పీతో కలిసి సమీక్షించారు. జిల్లా ఇంఛార్జి మంత్రి సిహెచ్. ఎస్. వేణుగోపాల్ కృష్ణ మాట్లాడుతూ, కాపులకు ఈ ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి సంక్షేమ పథకాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.. కాపుల సంక్షేమానికి జగనన్న ప్రభుత్వం పెద్ద పీట వెయ్య డం జరిగిందన్నారు.జగనన్న మాట ఇచ్చాడంటే చేస్తాడు అనే నమ్మకం ప్రజల్లో కలిగిందని పేర్కొన్నారు. నిడదవోలు లో సెప్టెంబర్ 16 న రాష్ట్ర కాపు నేస్తం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జగనన్న కాపు మహిళలకు వినాయక చవితి కానుకగా 15 వేలు కాపు నేస్తం జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాపు మహిళలకు ఈ ప్రభుత్వం అండగా నిలిచిందని పేర్కొన్నారు.హోమ్ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ, రాష్ట్రంలోని అర్హులైన పేదవారికి సంక్షేమ పథకాలను, ఆర్థిక ప్రయోజనాలను అందించి, వారి ఆర్థిక స్థితగతులను మార్చడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటికే పలు మార్లు సిఎం పర్యటన ను విజయవంతం చేశామని, అదే విధంగా ఈనెల 16 న వైయస్ఆర్ కాపు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# దేశానికే దిక్సూచిగా నిలిచిన తెలంగాణ


**హైదరాబాద్**

రాష్ట్రంలో 9 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ఎంబిబిఎస్ తరగతులను ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు ప్రగతి భవన్ నుండి వర్చువల్ గా ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర చరిత్రలో సుదినం. ఒక రాష్ట్రం ఒకేసారి 9 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభించడం దేశ వైద్య రంగ చరిత్రలోనే మొదటిసారి. ఇది సీఎం కేసిఆర్ పట్టుదలకు నిదర్శనం. రాష్ట్రంలో పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి రావాలని ఆయన మార్గ నిర్దేశంలో ఇంత గొప్ప విజయాన్ని సాధించామని అన్నారు. గత సంవత్సరం 8 కాలేజీలు ప్రారంభించి తెలంగాణ కొత్త రికార్డు సృష్టించింది. ఈ సంవత్సరం మన రికార్డును మనమే అధిగమించాం. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగంలో అందుబాటులోకి వచ్చిన ఎంబీబీఎస్ సీట్లలో తెలంగాణ వాటా 43 శాతం. ఇది గొప్ప రికార్డు. దేశంలోని మిగితా 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిపి 57 శాతం సీట్లు మాత్రమే అందుబాటులోకి తెచ్చాయి. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, 24 గంటల విద్యుత్తు సరఫరా, జిల్లాకో మెడికల్ కాలేజీ, రైతుబంధు వంటి కార్యక్రమాలతో మన రాష్ట్రం దేశానికే దిక్సూచిగా నిలిచింది. ఒకప్పుడు బెంగాల్ ఆలోచిస్తుంది.. దేశం అచరిస్తుంది అనే నానుడి ఉండేది. దాన్ని తిరగరాసిన ఘనత సీఎం కేసిఆర్ ది. ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ అని సీఎం కేసీఆర్ సంకల్పిస్తే.. దేశం మొత్తం అదే దారిలో నడుస్తున్నది. ఇప్పుడు తెలంగాణ అచరిస్తుంది.. దేశం అనుసరిస్తుంది అన్నంత గొప్పగా రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ ముందుకు తీసుకెళ్తున్నారు. ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించుకోవడమే కాదు.. సాధించుకున్న రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్ ది. ఈరోజు అడ్మిషన్లు పొందిన వైద్య విద్యార్థులకు శుభాకాంక్షలు. ఇంత గొప్ప పవిత్ర యజ్ఞంలో నాకూ భాగస్వామ్యం కల్పించినందుకు సీఎం కేసీఆర్ కు హృదయ పూర్వక ధన్యవాదాలని అన్నారు

# “గ్రీన్ ఇండియా ఛాలెంజ్” లో పాల్గొన్న ప్రపంచ ప్రఖ్యాత పర్యవరణ వేత్త ఎరిక్ సోల్హీమ్

**హైదరాబాద్**

శుక్రవారం నాడు బేగంపేటలో “గ్రీన్ ఇండియా ఛాలెంజ్” సృష్టికర్త, రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ తో కలిసి మొక్కలు నాటిన ఎరిక్ సోల్హీమ్.. అనంతరం మాట్లాడుతూ.. “మనిషి సృష్టించిన కాలుష్యం, కర్భన ఉద్గారాలు, అడవులను నరకడం” ఈ భూమిని అతలాకుతలం చేస్తున్నాయన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో హరితహారం కార్యక్రమం ద్వారా దశాబ్ధ కాలంలోనే 7% శాతం అడవులు పెరగడం అద్భుతమైన విషయం. ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ గారి విజనరీ లీడర్ షిప్ కు నిదర్శనం. ఇలాగే దేశంలో ప్రతీ రాష్ట్రం తెలంగాణ స్ఫూర్తిగా.. మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలి.



తెలంగాణలో ప్రభుత్వం మాత్రమే కాదు, జోగినిపల్లి సంతోష్ కుమార్ కూడా తన “గ్రీన్ ఇండియా ఛాలెంజ్” కార్యక్రమం ద్వారా కోట్ల మందిని కదిలించారు.. కోట్లాది మొక్కలు నాటించారు. ఆయన ప్రతీరోజు ప్రపంచంలో ఎక్కడో ఓ చోట నిరంతరం మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతుంటరనే విషయాన్ని చాలామంది పర్యావరణ మిత్రులు నాతో చెప్పారు. పచ్చదనం పెంపులో వారిది అద్భుతమైన పాత్ర. అంతేకాదు.. వారు ప్లాస్టిక్ నియంత్రణ కోసం కార్యక్రమాల్ని రూపొందించి అమలు చేయడం చాలా సంతోషించదగ్గ విషయం. మన పూర్వీకులెవరు ప్లాస్టిక్ వాడలేదు.. కానీ మనం కావాలని తెచ్చిపెట్టుకున్న ప్లాస్టిక్ భూతం ఇవ్వాల నేలను, మానవాళిని తినేస్తుంది. ఇది ఆగిపోవాలంటే ప్రతీ ఒక్కరు జోగినిపల్లి సంతోష్ కుమార్ కావల్సిన అవసరం ఉంది. నేను ఇవ్వాల ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముగ్గురు పర్యావరణవేత్తలకు “గ్రీన్ ఇండియా ఛాలెంజ్” విసురుతున్నాను. వారితో మొక్కలు నాటించి ప్రపంచవ్యాప్తంగా “గ్రీన్ ఇండియా ఛాలెంజ్” ను విస్తరించేందుకు నా వంతు తోడ్పాటును అందిస్తానంటూ తెలిపిన ఆయన.. ఇంతమంచి కార్యక్రమంలో భాగస్వామ్యం చేసినందుకు జోగినిపల్లి సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అప్పన్న ధ్వజస్తంభంకు స్వర్ణకాంతులు

## 1.8 కేజీల బంగారంతో మెరుగులు

**విశాఖపట్నం**

దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామి ధ్వజస్థంభం స్వర్ణకాంతులీనుతుంది. ఇప్పటి వరకు ఈ ధ్వజస్థంభం ఇత్తడి తాపంతో భక్తులకు దర్శనమిచ్చేది. అయితే బంగారు తాపడం చేయించేందుకు ప్రముఖ వస్త్ర, నగల వ్యాపార సంస్థ సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ ముందుకు వచ్చారు. సుమారు 1.8 కేజీల బంగారం (1802 గ్రాములు)తో ఈ ధ్వజస్థంబానికి స్వర్ణతాపడం పనులు పూర్తి చేయించారు. ఇక మీదట అప్పన్న భక్తులకు సింహాద్రినాధుడి ధ్వజస్థంభం దర్శనం బంగారు కాంతులతో కానరానుంది. బుధవారం ఉదయం నుంచి తాపడం పనులు పూర్తి చేశారు. సాయంత్రం ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహితులు కరి సీతారామాచార్యులు, ఇన్ చార్జ్ ప్రధానార్చక వెంకటరమణాచార్యులు, ఉప ప్రధానార్చకులు నరసింహం ఆచార్యులు, అర్చక పరివారం, వేద పండితులు ఆయా పూజాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. తొలుత విశ్వక్సేన, పుణ్యహావచనం, మహాసంప్రోక్షణ, షోడసోపచార పూజలు, గరుడ మూలమంత్రం, పంచసూక్తాలతో ప్రత్యేక హోమం నిర్వహించారు.

# ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ కు కేటాయించాలి

**సంగారెడ్డి**




నీలం మధు ముదిరాజ్ రాక కోసం ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం కోసం పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలంతా ఎదురుచూస్తున్నారని సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ గ్యారాల శ్రీను అన్నారు.పటాన్చెరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్ గారికి కేటాయించాలని కోరుతూ గ్యారాల శ్రీను ఆధ్వర్యంలో చిట్కుల్ ముదిరాజ్ సంఘానికి చెందిన 30 మంది చిట్కుల్ నుంచి గణేష్ గడ్డ వరకు పాదయాత్ర చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పటాన్ చెరు ఎమ్మెల్యే టికెట్ పై పునరాలోచించాలని డిమాండ్ చేశారు. చాలా సంవత్సరాలుగా నిరంతరం ప్రజలలో ఉంటూ స్వచ్ఛందంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ బీఅర్ఎస్ పార్టీకి విధేయుడుగా పనిచేసిన నీలం మధు ముదిరాజ్ కు పటాన్ చెరు టికెట్ కేటాయించాలని కోరారు,65 లక్షల జనాభా గల ముదిరాజ్ సామాజిక వర్గానికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క టికెట్ కేటాయించకపోవడం సరికాదన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం ప్రజలంతా సబండ వర్గాల నేత నీలం మధు వైపే చూస్తున్నారని నీలం సేవలు తమకు అవసరమని ప్రజలంతా భావిస్తున్నారని వెల్లడించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలను పరిగణలోకి తీసుకోని నీలం మధు ముదిరాజ్ కు టికెట్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మనసు మారాలని ఆ గణపతి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై కలకాలం ఉండాలని ఆకాంక్షిస్తూ చిట్కుల్ గ్రామం నుంచి గణేష్ గడ్డలోని గణేష్ టెంపుల్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాద్రి, నర్సింలు,వెంకటేశ్,సంజీవ్,శ్రీను,స్వామి,శ్రీను,జంగయ్య,నరేష్,రాము,రాజు, విష్ణు,ప్రశాంత్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో వైద్య కళాశాల ప్రారంభం

## అనందంతో నృత్యం చేసిన మంత్రి అల్లోల

**నిర్మల్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో 16 కోట్లతో నిర్మించిన వైద్య కళాశాలను ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వర్చువల్ గా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. నిర్మల్ లో మెడికల్ కళాశాల సందర్భంగా ఎన్టీఆర్ మినీ స్టేడియం నుండి దివ్య నగర్ లోని మెడికల్ కళాశాల వరకు భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో వైద్య సిబ్బందితోపాటు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో పాటు నాయకులు కార్యకర్తలు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం మంత్రి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని పేర్కొన్నారు. విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే విద్యను అభ్యసించుకోవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి కృషితోనే ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. విద్యార్థులు మెడికల్ కళాశాలను సద్వినియోగం చేసుకొని వైద్యరంగంలో ముందుకు సాగాలన్నారు. అనంతరం దివ్య గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పాలాభిషేకం చేశారు.

# ఇంతకీ కావలి తెదేపా టికెట్టు ఎవరికి

**కావలి**

వైకాపా సిట్టింగ్ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి ప్రత్యర్థిగా ఎవరిని బరిలోకి దించాలో అన్న సందిగ్ధత గత కొన్ని రోజులుగా కావలి నియోజకవర్గంలో ఏర్పడింది. వైకాపా తరఫున రెండుసార్లు గెలిచిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి ప్రత్యర్థిగా ఎవరిని నిలబెట్టాలోనన్న ఆలోచనలోనే ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. కావ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత దగుమాటి కృష్ణారెడ్డి అలియాస్ కావ్య కృష్ణారెడ్డి, త్రిపుర కన్స్ట్రక్షన్స్ అధినేత పసుపులేటి సుధాకర్ మరియు మాలేపాటి సుబ్బానాయుడు తెదేపా తరఫున నియోజకవర్గ టికెట్ కు బరిలో ఉన్నారు. అయినప్పటికీ బీద రవిచంద్ర కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఎవరికి ఇవ్వాలో అన్న సందిగ్ధతలో ఉన్నారు. ఒకవైపు మాలేపాటి సుబ్బానాయుడు ఇప్పటివరకు తెదేపా కావలి నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి పార్టీ బాగోగులు చూసుకుంటున్నారు. ఇటీవల రాజమండ్రిలో జరిగిన తెదేపా మహానాడుకి దగుమాటి కృష్ణారెడ్డి భారీ మొత్తంలో విరాళం ఇచ్చారు. ఇదిలా ఉండగా పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ సతీసమేతంగా తెదేపా అధ్యక్షుడు మరియు మాజీ ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబునాయుడుని కలిసి తను నియోజకవర్గంలో చేసినటువంటి పలు సేవా కార్యక్రమాలు ఆయనకు వివరించి ఎమ్మెల్యే టికెట్ కోరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఏది ఏమైనప్పటికీ ఇప్పటికీ కావాలి నియోజకవర్గ తెదేపా అభ్యర్థి ఎవరో ఇంకా తెలియరాలేదు. ఏది ఏమైనప్పటికీ కావలి ఎమ్మెల్యే స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకునేందుకు తెదేపా గట్టి ప్రయత్నాలు చేస్తుంది. మొన్నటి రోజున రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబును కలిసేందుకు వెళ్లిన జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కొనిజేటి పవన్ కళ్యాణ్ వచ్చే ఎన్నికలలో తెదేపా మరియు జనసేన కలిసి ఎన్నికలలో పోటీ చేస్తామని తెలిపిన అనంతరం కావలి నియోజకవర్గ ప్రతిపక్ష పార్టీ టికెట్ ఎవరికి ఇస్తారో అన్న ఆకాంక్ష నియోజకవర్గ ప్రజలలో తీవ్రంగా ఏర్పడింది. తెదేపా జనసేన భాజపా కలిసి వచ్చినప్పటికీ కావలిలో ఖచ్చితంగా మరల వైకాపా గెలుస్తుందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. టికెట్ ఎవరికో గెలిచేది ఎవరో వేచి చూడాలి మరి.

# పండుగ వాతావరణాన్ని తలపించిన గణేష్ కార్నివల్



**కరీంనగర్**

గణపతి పూజ చాలావిశిష్ఠమైనదని, శక్తివంతమైనదని తద్వారా శుభ ఫలాలను అత్యధికంగా పొందుతామనిఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ పట్టణం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్ట్స్ వేడుకగా వేద మంత్రాల మధ్య ఏర్పాటు చేసినటువంటి మట్టి గణపతే మహా గణపతి, వినాయక చవితి విశిష్ఠత అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగనములో విశేష పూలతో అలంకరించినటువంటి మట్టి గణపతికి పూజా కైంకర్యాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలందరు పర్యావరణ హితంగా మెదలాలని, పర్యావరణ పరిరక్షణే ప్రధాన విధిగా భావించి ముందుకు సాగాలని కోరారు. ఉత్సవాలు అనగానే చాలా మంది ప్రణాళిక లేకుండా వ్యయం చేస్తారని దానిని విస్మరించి ఆధాయ వనరులను పెంపొదించుకునే దిశగా పయనించాలని వారు చెప్పారు. మట్టి విగ్రహాలను పూజించడంవలన ముల్లోకాల్లో పూజలు చేసినంత ఫలితం వస్తుందని పలు పురాణాల్లో స్పష్టంగా లిఖించబడినదని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరుఉత్సవాలలో మట్టి గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షకులుగా ఉండాలని పిలుపునిచ్చారు.నేడు చాలా మందికి అవగాహన లేకపోవటం వలన ఇష్టానుసారంగా ప్రతిమలను ప్రతిష్ఠిస్తున్నారని గుర్తు చేస్తు ప్రతిష్ఠించటం చాలా మంచి సూచిక కాని వారు పర్యావరణ ప్రేమికులుగా మట్టితో చేసినవి ప్రతిష్ఠించాలని సూచించారు. తద్వారా సమాజాన్ని కాలుష్య కొర నుండి కాపాడావచ్చని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం వారు నిర్వహకులకు పారితోషికాలను ప్రకటించాలని, రాయితీలు ఇవ్వాలని కోరారు. నిర్వాహకులు అందరు తప్పనిసరిగా పర్యావరణ పరిరక్షణ నియమాలను పాటించాలని మనవాళికి రక్షణ కవచంగా ఉండాలని కోరారు.సమాజానికి చేయుతనివ్వాటానికై నిర్వాహకుల్లో ఉత్సహం నింపటానికై నేడు పాఠశాలలో మట్టి గణపతి ఉత్సవాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతిని పూజించాలని ప్రకృతి మిత్రునిగా వ్యవహరించాలని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మాగణపతి మట్టి గణపతి మరి మీది, మట్టి గణపతి శుభఫలాలకు అధిపతి నృత్యాలు చాలా ఆకర్షింపచేశాయి. సదస్సులో భాగంగా విద్యార్థులచేత మట్టిగణపతి కి జై, మట్టి గణపతి ని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం మట్టి గణపతియే మహాగణపతి అని నినాదాలు చేపించి చక్కటి అవగాహన కల్పించారు. వేడుకలను మరింత ఉత్సాహపరిచే విధంగా సుమారు 100 మంది విద్యార్థులు వివిధ దేవతామూర్తుల రుపాల్లో విచ్చేసి భక్తి వాతావరణాన్ని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చికోటిని అవమానపరచిన బీజేపీ నేతలు

## మండిపడుతున్న ఆర్యవైశ్య నేతలు

**హైదరాబాద్**

చికోటి ప్రవీణ్ ని బీజేపీ పార్టీ పిలిచి అవమానించడం పై తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మండిపడింది. బీజేపీ పార్టీ ఒక్క చికోటి ప్రవీణ్ నే కాదు రాష్ట్రంలో ఉన్న ఆర్యవైశ్యులను అవమానించినట్లుగా భావిస్తున్నాం. బీజేపీ పార్టీకి చికోటి ప్రవీణ్ అవసరం లేకుంటే మా ఆర్యవైశ్య సమాజానికి కూడా బీజేపీ పార్టీ అవసరం లేదు. లక్షలు ఖర్చు పెట్టి ఒడ్డింగ్ లు , ఫ్లెక్సీలు , బ్యానర్ లు పెట్టి వేలది మందితో ర్యాలీ గా బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వస్తే పార్టీ లో జాయిన్ చేసుకోకుండా అవమానించడం దారుణమని అన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఒక రోజు ముందు అపాయింట్ మెంట్ ఇచ్చి జాయిన్ చేసుకోకుండా అవమానించారు. తక్షణమే కిషన్ రెడ్డి చికోటి ప్రవీణ్ ని పిలిపించుకుని మాట్లాడాలని...లేని పక్షంలో ఆర్యవైశ్యులం అంత ఏకమై బీజేపీ కి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీ నారాయణ గుప్తా హెచ్చరించారు.

# పోడు పోరులో మహిళ బలి

**ఆశ్వారావుపేట**

ఫారెస్ట్ అధికారులకు గిరిజన రైతులకు జరుగుతున్న పోరులో మహిళా రైతు ప్రాణాలు పోయిన సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో చోటు చేసుకుంది. వారం రోజులుగా ఫారెస్ట్ అధికారులకు గిరిజన రైతులకు జరుగుతున్న భూ పోరాటంలో తీవ్ర విషాదం నెలకొన్నది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని నల్లివారిగుడేం పంచాయితి పరిధిలో గత వారం రోజులుగా స్థానిక రైతులు అటవీ భూమిని చదును చేస్తూ ఆ భూమిని తమకు అప్పగించాలి అంటూ ఫారెస్ట్ అధికారులతో పోరాడుతున్నారు.ఈ క్రమంలో గత వారం ఫారెస్ట్ అధికారులు, గిరిజనులు కలిసి అట్టి భూమిని సర్వే చేసి ఎవరిదో తేల్చాలి అంటూ రెవెన్యూ శాఖ అధికారులను కోరారు. అయితే శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టగా ఆ సర్వే తప్పుడు సర్వే అంటూ కొందరు గిరిజనులు అధికారులతో ఘర్షణకు దిగారు.ఈ క్రమంలో మరి కొందరు గిరిజనులు అట్టి భూమిలోని జమాయిల్ చెట్లను నరికుతున్న క్రమంలో అక్కడే ఉన్న మహిళ రైతు బొర్రా తిరుపతమ్మ(50) తలపై జమాయిల్ చెట్టు కూలటంతో మహిళ రైతు తీవ్రంగా గాయపడి అక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లగా ప్రాథమిక చికిత్స కోసం మండల కేంద్ర పరిధిలోని దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రనికి తరలించారు,గాయపడిన మహిళను పరీక్షించిన వైద్యులు అప్పటికే మహిళ పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించాలి అని సూచించారు,మెరుగైన వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యంలో మహిళ మృతి చెందింది.అప్పటివరకు తమతో ఉన్న మహిళ అనుకొని ప్రమాదంతో మృతిచెందటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# గడివేములలో టీడీపీ నిరాహార దీక్ష

**పాణ్యం**

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసనగా "బాబు గారికి తోడుగా ఒక నియంత పై పోరాటం కోసం మేము సైతం" కార్యక్రమం లో భాగంగా శుక్రవారం పాణ్యంనీ నియోజకవర్గనీ గడివేముల మండల కేంద్రంలో పాణ్యంనీ మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి టీడీపీ శ్రేణులతో కలిసి రిలే నిరాహారదీక్ష చేపట్టారు, తరువాత దీక్ష కార్యక్రమం లో చంద్రబాబు కి మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.



# లాయర్ సిద్దార్ధ్ లూథ్రాపై పిర్యాదు

**విజయవాడ**

గురుగోవింద్ సింగ్ వ్యాఖ్యలను ట్విట్టర్ లో పోస్ట్ చేసిన లాయర్ లాయర్ సిద్దార్ద్ లూథ్రాపై పిర్యాదు నమోదయింది. మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేసును వాదిస్తున్న సుప్రీం కోర్టు అడ్వకేట్ ల్ సిద్దార్థ లుత్రా పై రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు పిర్యాదు చేసారు. న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కనుచూపు మేరలో కనిపించనప్పుడు కత్తి అనే ఆయుధం పట్టాల్సిందే అని ట్విట్టర్ లో చేసిన కామెంట్ హింసను ప్రేరేపించేలా ఉందని, దీనిని సుమోటోగా తీసుకుని సిద్దార్థ లుథ్రా పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే పిర్యాదు చేసారు.

# టీడీపీ, జనసేనది ఫెవికోల్ బంధం

**నందిగామ**

జనసేన టీడీపీ పొత్తు పై మంత్రి జోగి రమేష్ వ్యాఖ్యానించారు. టీడీపీ, జనసేన వాళ్ళ బంధం ఫెవికాల్ లాగా అతుక్కుని ఉన్నారు. జనసేన, టీడీపీ 2014 నుంచే కలిసి ఉన్నారు. విడిగా వస్తారని వైసిపి ఎప్పుడూ భావించలేదు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ జనసేన ను చిత్తు చిత్తుగా ఓడిస్తాం. చంద్రబాబు ఆంధ్ర ప్రదేశ్ ను అవినీతి రాష్ట్రం గా మార్చాడు. సూట్ కేసు కంపెనీలు పెట్టి హవాలా రూపంలో వేలకోట్ల రూపాయలు దొడ్డిదారిన తరలిస్తాడని చంద్రబాబు మేధావి అన్నవారే ముక్కుమీద వేలు వేసేలా చేశాడు. చంద్రబాబు కు తగిన శాస్తి జరిగింది ప్రజలు అనుకుంటున్నారు. జగన్ మోహన్ రెడ్డి 4 ఏళ్ళ పరిపాలనలో ప్రజలకు లబ్ధి చేకూరుతుందని చంద్రబాబు వల్ల ఏం లబ్ధి జరిగిందో చెప్పాలని అన్నారు.

# శ్రీశైలం ఈవోకు జైలు శిక్ష, జరిమానా

**అమరావతి**



కడప మాజీ మున్సిపల్ కమిషనర్, ప్రస్తుతం శ్రీశైలం ఆలయ ఈవో గా వున్న లవన్నకు నెల రోజులు జైలు శిక్ష, రూ.15 వేల రూపాయల జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ తన ఇంటిని అక్రమంగా కూల్చారంటూ కడపకు చెందిన పద్మావతి బాయీ హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ పిటిషనర్ ఇంటిని కూల్చివేసి వైఎస్ఆర్సీపీ నాయకుడి ఇంటికి రోడ్డు వేశారంటూ పిటిషన్లో పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిటిషన్ను జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి విచారించారు. అధికారులు తప్పు చేసారని నిర్ధారణ కావడంతో నెల రోజులు జైలు శిక్షతో పాటు రూ.15 వేలు జరిమానా విధిస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది

# నిలోఫర్ నుంచి బాలుడు ఆదృశ్యం

**హైదరాబాద్**



నాంపల్లి నిలోఫర్ హాస్పిటల్ లో ఆరు నెలల బాబు ఫైజల్ ఖాన్ గురువారం రాత్రి నుంచి కలిపించడంలేదు. గండిపేట ప్రాంతానికి చెందిన నాలుగు సంవత్సరాల పెద్ద బాబును అనారోగ్యం కారణంగా నిలోఫర్ హాస్పిటల్ కు తల్లిదండ్రులు తీసుకువచ్చారు. భోజనం కోసం తల్లి నిద్రపోతున్న పిల్లలిద్దరిని మంచంపై వదిలి బయటికి వెళ్లింది.ఆదే సమయంలో ఆరు నెలల చిన్న కుమారుడ్ని గుర్తు తెలియని వ్యక్తులుఎత్తుకెల్లారు. రాత్రి నుండి కనిపించకపోవడంతో బాబు తండ్రి సల్మాన్ ఖాన్ నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసాడు.

# మంత్రి గంగులపై ఫ్లెక్సీలు


**కరీంనగర్**

కరీంనగర్ లో వివాదాస్పదంగా ఫ్లెక్సీలు వెలిశాయి. గురువారం కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తానని ప్రకటించడంతో కరీంనగర్ జిల్లా మంత్రి గంగుల కమలాకర్ కు వ్యతిరేకంగా ఈ ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. పలువురు బిజెపి పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. బండి సంజయ్ కరీంనగర్ నుండి పోటీ చేస్తున్నానని ప్రకటించిన నేపథ్యంలో అధికార బీఆర్ఎస్ పార్టీ ఎంఐఎం పార్టీతో జతకట్టిందని ఫ్లెక్సీల సారాంశం. అయితే కొన్నిచోట్ల మున్సిపల్ సిబ్బంది ఈ ఫ్లెక్సీలను తొలగించగా మరికొన్నిచోట్ల ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి.

# పలాస నియోకవర్గ కేంద్రంలో ఉద్రిక్తత

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ టీడీపీ నేతలు పలాస కేటి రోడ్లో రీలే నిరాహార దీక్షను చేపట్టారు. దీక్షకు సంఘీభావం తెలపడానికు వచ్చిన మాజీ మంత్రి గౌతు శివాజీను పోలీసులు అదుపులోకు తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. శివాజీను పోలీస్ స్టేషన్ కు తరలించడంతో పలాసలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీస్ స్టేషన్లో శివాజి తీవ్ర అస్వసత్థకు గురైయారు. విషయం తెలియగానే గౌతు శిరీష, టిడిపి నాయకులు. దీక్షా శిబిరం నుండి నినాదాలు చేస్తూ ర్యాలీగా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు చేరుకుననారు. అస్వస్థతకు గురైన శివాజీను ఆసుపత్రుకు తరలించామని పోలీసులు వెల్లడించారు.

# మిస్టర్ ఇడియట్" ఫస్ట్ లుక్



మాస్ మహారాజ్ రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా "మిస్టర్ ఇడియట్". ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ మిస్టర్ ఇడియట్ సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. ఇవాళ శుక్రవారం హీరో మాధవ్ పుట్టినరోజు సందర్భంగా మిస్టర్ ఇడియట్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ – ముందుగా మాధవ్ కు బర్త్ డే విశెస్ చెబుతున్నా. ఇవాళ నా చేతుల మీదుగా మిస్టర్ ఇడియట్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. పెళ్లిసందడి లాంటి మంచి రొమాంటిక్ ఎంటర్ టైనర్ రూపొందించిన నా శిష్యురాలు గౌరీ రోణంకి ఈ చిత్రాన్ని కూడా అందరినీ ఆకట్టుకునేలా తెరకెక్కించిందని ఆశిస్తున్నాను. మాస్ మహారాజ రవితేజ సోదరుడు రఘు కొడుకు మాధవ్ ఈ సినిమాతో హీరోగా స్థిరపడాలని విష్ చేస్తున్నా. రవితేజ ఇడియట్ మూవీ ఎంత పెద్ద హిట్ అయ్యిందో ఈ మిస్టర్ ఇడియట్ కూడా అంతకంటే పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటున్నా. ఈ సినిమా యూనిట్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. అన్నారు.

దర్శకురాలు గౌరీ రోణంకి మాట్లాడుతూ – నా మొదటి సినిమా పెళ్లి సందడికి మా గురువు గారు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణ చేశారు. ఆ సినిమాను సక్సెస్ చేసి మీరంతా నన్ను ఆశీర్వదించారు. నా రెండో సినిమా మిస్టర్ ఇడియట్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేసి బ్లెస్ చేసిన మా గురువు గారికి థాంక్స్ చెబుతున్నా. ఈ సినిమా కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

నిర్మాత జె జే ఆర్ రవిచంద్ మాట్లాడుతూ – మా మిస్టర్ ఇడియట్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ను రాఘవేంద్రరావు గారు రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది. ఆయనకు థాంక్స్ చెబుతున్నా. అలాగే నా వెంటే ఉండి సపోర్ట్ చేస్తున్న నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు గారికి కృతజ్ఞతలు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్, ఎడిటర్ విప్లవ్, సినిమాటోగ్రఫీ రామ్, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్ కుమార్.. ఇలా టాలెంట్ ఉన్న మంచి టెక్నీషియన్స్ మా సినిమాకు పనిచేశారు. మాధవ్ కు మా టీమ్ అందరి తరుపున హ్యాపీ బర్త్ డే చెబుతున్నాం. ఈ మూవీలో ఆయన యాక్టింగ్ ఇంప్రెస్ చేస్తుంది. ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. నవంబర్ లో మిస్టర్ ఇడియట్ ను థియేటర్స్ లో రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. అన్నారు.

నటీనటులు – మాధవ్, సిమ్రాన్ శర్మ




# ఖుషి" హ్యాపీనెస్ షేరింగ్



**- 100 లక్కీ ఫ్యామిలీస్ కు లక్ష రూపాయల చొప్పున చెక్స్ అందించిన హీరో విజయ్ దేవరకొండ**

"ఖుషి" సినిమాకు ఘన విజయాన్ని అందించిన అభిమానులతో తన సంతోషాన్ని పంచుకున్నారు హీరో విజయ్ దేవరకొండ. ఖుషి హ్యాపీనెస్ షేర్ చేసేందుకు ఎంపిక చేసిన 100 లక్కీ ఫ్యామిలీస్ కు లక్ష రూపాయల చొప్పున చెక్స్ అందించారు. ఈ చెక్స్ అందుకుంటున్న ఫ్యామిలీస్ ఉద్వేగానికి లోనై విజయ్ ను హగ్ చేసుకున్నారు. హైదరాబాద్ లో జరిగిన ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా

నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ – ఖుషి సినిమా సక్సెస్ మా అందరికీ ఎంత ఖుషిని పంచిందో మీకు తెలుసు. మీ అందరి ఆదరణ వల్లే సినిమా ఇంత సక్సెస్ అయ్యింది. మా సంతోషాన్ని మీతో కూడా పంచుకునేందుకు విజయ్ గారు ఈ ఇనిషేటివ్ తీసుకోవడం హ్యాపీగా ఉంది. ఆడియెన్స్, అభిమానులు ఇచ్చిన ప్రేమ వల్లే మా సంస్థ ఇంత మంచి పొజిషన్ లో ఉంది. వారికి తిరిగి ఇవ్వడం అనే గుడ్ కాన్సెప్ట్ విజయ్ తీసుకురావడం బాగుంది. ఇండస్ట్రీలోని మిగతా వారు కూడా ఇలాంటి అడుగు వేస్తారని ఆశిస్తున్నాను. అన్నారు.

నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ – మా ఖుషి సినిమా 100 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ దాటి సూపర్ హిట్ అయ్యింది. ఇంత మంచి సక్సెస్ ఇచ్చిన ప్రేక్షకులు, ఫ్యాన్స్ కు థాంక్స్ చెబుతున్నాం. 100 మందికి హెల్ప్ చేయాలనే ప్రయత్నం మా మూవీతో విజయ్ స్టార్ట్ చేసినందుకు హ్యాపీగా ఉంది. ఇలాంటి మంచి పనులు చేసేందుకు అందరినీ ఎంకరేజ్ చేసే స్టెప్ ఇది. అన్నారు.

దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ – విజయ్ తో నేను ట్రావెల్ చేసిన ఈ రెండేళ్లలో ఫ్యాన్స్ ఆయన మీద చూపించిన ప్రేమలో కొంత నాపైనా చూపించారు. ఖుషిని ఇంత పెద్ద సక్సెస్ చేసినందుకు అభిమానులకు థాంక్స్. మీలో 100మందికి మా లవ్ షేర్ చేయాలనే ప్రయత్నం నా సినిమా ద్వారా విజయ్ మొదలుపెట్టడం హ్యాపీగా ఉంది. కేవలం తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, సౌత్ స్టేట్స్ నుంచి సెలెక్ట్ చేశారు. ఎందుకంటే మా మూవీకి సౌత్ లో అన్ని ప్లేసెస్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. విజయ్ నుంచి నేను ఇన్స్ పైర్ అయిన విషయం ఒకటుంది. సక్సెస్ వచ్చినా ఫెయిల్యూర్ వచ్చినా విజయ్ ఒకేలా ఉంటాడు. ఇచ్చిన మాట మీద నిలబడతాడు. ఎలాంటి సందర్భంలోనైనా విజయ్ ప్రయత్నంలో లోపం ఉండదు. మీరు కూడా ఆయన్ను చూసి ఇన్స్ పైర్ అవ్వాలని కోరుకుంటున్నా. ఈ వన్ లాక్ చెక్ మీ అవసరాలకు ఉపయోగపడి మీ అందరికీ ఖుషి పంచాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా. అన్నారు.

హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – నాకు ఇంత ప్రేమ పంచుతున్న మీ కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఉంటుంది. ఎందుకంటే నేను కూడా ఒకప్పుడు ఇలా ఎవరైనా మనకు హెల్ప్ చేస్తే బాగుండు అని అనుకున్న వాడినే. చదువుకునే రోజుల్లో ఫ్రెండ్స్ అంతా వెకేషన్ వెళ్తే నేను డబ్బులు ఇంట్లో అడగి ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక ఉండిపోయేవాడిని. అప్పుడు మా ఫ్రెండ్స్ టూర్ లో ఎలా ఎంజాయ్ చేస్తున్నారో అని ఆలోచించేవాడిని. తమ్ముడి ఇంజినీరింగ్ ఫీజు కోసం ఇబ్బందిపడుతున్నప్పుడు అలాంటి అవసరంలో ఎవరైనా కొంత డబ్బు ఇస్తే బాగుండును అనిపించేది. కానీ ఎవర్నీ అడగడానికి ఇష్టం ఉండేది కాదు. అవన్నీ దాటుకుని ఒక ఫ్యామిలీగా ఈ స్థాయికి చేరుకున్నా. ఇవాళ మీకు ఈ హెల్ప్ చేయగలుగుతున్నా అంటే అది నా పర్సనల్ కోరిక. ఈ లక్ష రూపాయలు అందిన తర్వాత కొంచెం సంతోషం కలిగి ఒత్తిడి తగ్గి, బలాన్నిచ్చి మీకు ఆనందంగా అనిపిస్తే నాకు అదే సంతృప్తినిస్తుంది. ఈ చిన్న సాయం మీకు ఉపయోగపడితే నాకు హ్యాపీ. నాకు థ్యాంక్స్ చెప్పకండి. మీతో నా ప్రేమను షేర్ చేసుకుంటున్నా అంతే. లాస్ట్ టైమ్ కొంతమంది పిల్లల్ని టూర్ కు పంపించా. ఈ ప్రోగ్రాం అనౌన్స్ చేసినప్పటి నుంచి 50 వేలకు పైగా అప్లికేషన్స్ వచ్చాయి. అయితే 100 మందికి మాత్రమే చేయగలుగుతున్నాం. ప్రతి ఇయర్ ఇంకొందరికి హెల్ప్ చేస్తా. ఇలా నేను స్ట్రాంగ్ గా ఉన్నంతవరకు, నేను సినిమాలు చేస్తున్నంతకాలం మీకు సపోర్ట్ చేస్తూనే ఉంటాను. మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు థాంక్స్. అన్నారు.




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950